# విశాల భారతి

తెలుగు దినపత్రిక

9-02-2026

www.vishalabharati.com
epaper.vishalabharati.com

సోమవారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 38


## మేయర్ పీఠంపై 'పరోక్ష' పోరు



- 11న మున్సిపల్ పోలింగ్, 13న ఫలితాలు
- 16న మేయర్, చైర్‌పర్సన్ల ఎన్నిక
- చేతులెత్తే పద్ధతిలో పరోక్ష ఎన్నికల నిర్వహణ
- ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఎక్స్-అఫీషియో ఓటు
- విప్ ధిక్కరిస్తే సభ్యత్వం రద్దు ఖాయం
- సమాన ఓట్లు వస్తే లాటరీ ద్వారా విజేత

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ మున్సిపల్ రాజకీయ ముఖచిత్రంలో అసలైన సమరానికి తెరలేచింది. రాష్ట్రంలోని పుర పాలక సంఘాలు, కార్పొరేషన్లలో అధికారాన్ని చేజిక్కించుకోవడమే లక్ష్యంగా ప్రధాన పార్టీలు వ్యూహప్రతివ్యూహాల్లో మునిగిపోయాయి. ఈ నేపథ్యంలో మేయర్, చైర్‌పర్సన్ల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం అత్యంత కీలకమైన మార్గదర్శకాలను జారీ చేసింది. క్షేత్రస్థాయిలో పాలనను శాసించే ఈ పదవుల ఎంపిక ప్రక్రియలో ఎక్కడా చిన్న పొరపాట్లు జరగకుండా చూడాలని యంత్రాంగాన్ని ఆదేశించింది.

మిగతా 3లో..




# కేసీఆర్‌కు దొంగ పుత్రుడు కేటీఆర్

- కిషన్ రెడ్డిపై ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో విమర్శల దాడి
- కేసీఆర్, కేటీఆర్ అరెస్టులను బీజేపీ అడ్డుకుంటోందని ఆరోపణ
- కాళేశ్వరం అవినీతి, ఫోన్ ట్యాపింగ్‌పై సీఎం ఘాటు వ్యాఖ్యలు
- పిల్లగాడిని చూసి పిల్లనివ్వాలి" అంటూ ఓటర్లకు సీఎం పిలుపు
- ఏప్రిల్ తర్వాత రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ
- బీఆర్ఎస్ అంటే 'బ్లాక్‌మెయిల్ రాజకీయ సమితి' అని ఎద్దేవా

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి పెరిగింది. భూపాలపల్లి వేదికగా జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వైఖరిని తప్పుబడుతూ, ఆయన పేరును "కల్వకుంట్ల కిషన్ రావు"గా మార్చేశారని ఎద్దేవా చేశారు. కేసీఆర్, కేటీఆర్‌లను అరెస్టు చేయకుండా కిషన్ రెడ్డి రక్షణ కవచంలా మారుతున్నారని సీఎం ఆరోపించారు. కాళేశ్వరంలో జరిగిన భారీ అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తూ, ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ అన్నట్లుగా బీజేపీ, బీఆర్ఎస్ నాటకాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. ఈ రెండు పార్టీలు లోపాయికారీ ఒప్పందాలతో రాష్ట్రాన్ని వంచిస్తున్నాయని, గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తన 8 సీట్లను బీజేపీకి ధారాదత్తం చేసిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ ఉదంతంపై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. గత ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌ను ఆయుధంగా చేసుకుని పారిశ్రామికవేత్తలను, రాజకీయ నాయకులను బ్లాక్‌మెయిల్ చేసిందని, తద్వారా భారీగా

మిగతా 2లో..

## భారత్-మలేసియా అనుబంధం చాలా స్పెషల్

- ఉగ్రవాదంపై భారత్ పోరులో ద్వంద్వ ప్రమాణాలకు తావులేదు
- మలేషియాతో రక్షణ, సెమీకండక్టర్ రంగాల్లో సరికొత్త ఒప్పందాలు
- ఇండో-పసిఫిక్ ప్రాంత అభివృద్ధిలో ఆసియాన్ కీలక పాత్ర
- భారత సంతతి ప్రజలతో మలేషియాకు ఉన్న విడదీయలేని బంధం
- తమిళ భాష, సినిమా ఇరుదేశాల మధ్య సాంస్కృతిక వారధి
- ప్రధాని మోదీకి పుత్రజయలో అన్వర్ ఇబ్రహీం ఘన స్వాగతం



**విశాలభారతి, అంతర్జాతీయం:**

భారత విదేశాంగ విధానంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. ఉగ్రవాదం అనే భూతాన్ని తుదముట్టించే విషయంలో భారత్ వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ వేదికపై మరోసారి కుండబద్దలు కొట్టారు. మలేషియా పర్యటనలో ఉన్న ఆయన, ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో భేటీ అయిన సందర్భంగా ఉగ్రవాదంపై తన గళాన్ని బలంగా వినిపించారు. తీవ్రవాద భావజాలంపై పోరాటంలో రాజీ పడేది లేదని, ఇందులో ద్వంద్వ ప్రమాణాలు ఉండకూడదని స్పష్టం చేశారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, నిఘా వర్గాల మధ్య సమాచార మార్పిడిని పెంచుకుంటూ క్షేత్రస్థాయిలో చర్యలకు సిద్ధమవ్వడం గమనార్హం. ఇది ఇరు దేశాల భద్రతకే కాకుండా, మొత్తం ఆసియా ప్రాంత శాంతికి భరోసా ఇచ్చే కీలక పరిణామంగా నిపుణులు భావిస్తున్నారు. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక ముఖచిత్రంలో ఇండోపసిఫిక్ ప్రాంతం అత్యంత కీలకమైన ఇంజిన్‌గా మారిందని మోదీ విశ్లేషించారు. ఆగ్నేయ ఆసియా దేశాల కూటమి (ఆసియాన్) తో భారత్ బంధం కేవలం వ్యూహాత్మకమైనది మాత్రమే కాదు, అది మన ఉమ్మడి భవిష్యత్తుకు పునాది అని ఆయన అభివర్ణించారు. ఆసియాన్ఇండియా వస్తు వాణిజ్య ఒప్పందం పై సమీక్షను వేగవంతం చేయడం ద్వారా ఆర్థిక కార్యకలాపాలను మరో స్థాయికి తీసుకెళ్లాలని ఇరువురు నేతలు నిర్ణయించుకున్నారు. ఇది కేవలం వాణిజ్యం మాత్రమే కాదు, ఇరు దేశాల మధ్య ఉన్న పరస్పర విశ్వాసానికి నిదర్శనం. ప్రాంతీయ సుస్థిరత కోసం మలేషియా వంటి మిత్రదేశాల సహకారం ఎంతో అవసరమని ప్రధాని ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. భారతదేశం వెలుపల మన సంస్కృతిని, సంప్రదాయాలను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటున్న దేశాల్లో మలేషియా అగ్రస్థానంలో ఉంది.

మిగతా 4లో..

## ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలవుతున్న పసి ప్రాణాలు!

- హాస్పిటల్ ఆనుకొని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణ పనులు
- దుమ్ముతో ప్రమాదంలో పడుతున్న చిన్నారుల ఆరోగ్యం
- బాధ్యతలను విస్మరించిన కాంట్రాక్టర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని తీవ్ర ఆరోపణలు
- జోక్యం చేసుకోకపోతే మున్సిపల్ ఓటే ప్రశ్నార్థకం

04






## రేవంత్ కోసమే ల్యాబ్ తగులబెట్టారు

- నాంపల్లి ఎఫ్ఎస్ఎల్ అగ్నిప్రమాదం వెనుక కుట్ర ఉందన్న కేటీఆర్
- మున్సిపల్ ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి తీరుపై విమర్శలు
- ఓటుకు నోటు కేసు సాక్ష్యాల కోసమే ఈ పని చేశారని ఆరోపణ
- రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ డిమాండ్
- పొంగులేటిపై ఈడీ దాడులు, సింగరేణి ఇష్యూపై కేంద్రం మౌనం
- రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలని విన్నపం

02

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల వేడితో రగిలిపోతోంది. సరిగ్గా ఇదే సమయంలో హైదరాబాద్‌లోని నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదం కొత్త మలుపులు తిరుగుతోంది. హనుమకొండ పర్యటనలో ఉన్న కేటీఆర్, ఈ ప్రమాదాన్ని కేవలం అనుకోకుండా జరిగిన సంఘటనగా తాము భావించడం లేదని కుండబద్దలు కొట్టారు. ప్రజల మనసుల్లో రకరకాల సందేహాలు ఉన్నాయని, ఒక అత్యంత కీలకమైన ప్రభుత్వ విభాగంలో మంటలు చెలరేగడం వెనుక పెద్ద నెట్‌వర్క్ ఉందనే సంకేతాలను ఆయన ఇచ్చారు.



### ఓటుకు నోటు కేసు రిపోర్టులు సేఫ్

- నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం ఉదయం స్వల్ప అగ్నిప్రమాదం
- కీలక ఆధారాలు కాలిపోయాయంటూ సోషల్ మీడియాలో భారీ ప్రచారం
- రూమర్లను కొట్టిపారేసిన ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ శిఖా గోయల్

03

## ఉచిత బస్సు తప్ప అన్నీ తుస్సే..!

- సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై హరీశ్‌రావు నిప్పులు
- 'బస్సు తప్ప.. మిగతాదంతా తుస్సు' అంటూ ఎద్దేవా
- గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని విమర్శ
- కేసీఆర్ హయాంలోని సంక్షేమ పథకాల నిలిపివేతపై మండిపాటు
- రెండేళ్లలో మళ్లీ కేసీఆర్ సర్కార్ వస్తుందని ధీమా
- మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపు



03



### కాంగ్రెస్, బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచుకున్నాయి

- కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి
- ఖమ్మం క్రాస్ రోడ్ నుంచి హుజూర్‌నగర్ వరకు భారీ బైక్ ర్యాలీ
- కేంద్ర నిధులతో కోదాడను మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం
- బీజేపీకి భయపడే ఆ రెండు పార్టీలు లోపాయికారీ ఒప్పందం చేసుకున్నాయి

02

## ఫామ్ హౌస్ కదలని కేసీఆర్



- తెర వెనకకే గులాబీ బాస్.. ఫామ్ హౌస్‌కే పరిమితమైన కేసీఆర్
- ప్రచార భారమంతా కేటీఆర్, హరీష్ రావు భుజాలపైనే
- రేవంత్ రెడ్డి సంక్షేమ అస్త్రాలు.. అధికార పక్షం దూకుడు
- సొంత పార్టీ నుంచే అవినీతి ఆరోపణలు.. ఇరకాటంలో నేతలు
- ఆధారాలు లేని విమర్శలతో వెలవెలబోతున్న బీఆర్ఎస్ సభలు
- నేటితో ముగియనున్న ప్రచారం.. గట్టెక్కేది ఎవరన్నది సస్పెన్స్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయ రణక్షేత్రంలో ఎన్నికల నగారా మోగిన వేళ, ప్రధాన పార్టీల మధ్య ప్రచార యుద్ధం పతాక స్థాయికి చేరింది. ఏ పార్టీకైనా అధినేత ప్రాతినిధ్యమే ఆ పార్టీకి సగం బలంగా నిలుస్తుంది. ప్రస్తుత ఎన్నికల సరళిని పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రి ఎనుముల

మిగతా 2లో..

GENERAL news
WWW.VISHALABHARATI.COM
విశాల భారతి

# ఫామ్ హౌస్ కదలని కేసీఆర్

**మొదటిపేజీ తరువాయి**



రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేస్తూ క్యాడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. మరోవైపు భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కేంద్ర మంత్రులు బండి సంజయ్, జి. కిషన్ రెడ్డిలతో పాటు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కానీ, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ క్యాంప్‌లో మాత్రం పరిస్థితులు భిన్నంగా కనిపిస్తున్నాయి. ఆ పార్టీకి అసలైన బలం, జనాలను ఆకట్టుకోగల వక్త కేసీఆర్ ప్రచారానికి రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. పార్టీ అధినేత కేసీఆర్ ఇప్పటి వరకు ఫామ్ హౌస్ విడిచి బయటకు రాకపోవడంతో, అభ్యర్థుల తరపున ప్రచార బాధ్యతలను కేటీఆర్ మరియు సీనియర్ నేత హరీష్‌రావు మాత్రమే భుజాన వేసుకున్నారు. వాస్తవానికి కేసీఆర్ ఎన్నికల సభలో ప్రసంగిస్తే వచ్చే ఊపు, ఆ వేగం కేటీఆర్ లేదా హరీష్‌రావు వల్ల సాధ్యం కాదనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. గతంలో అనేక సందర్భాల్లో కేసీఆర్ తన వాక్చాతుర్యంతో ఓటర్లను మలుచుకున్న దాఖలాలు ఉన్నాయి. ఇప్పుడు ఆయన లేకపోవడం వల్ల సభలు వెలవెలబోతుండగా, కేటీఆర్ మరియు హరీష్‌రావు చేస్తున్న ప్రసంగాలు రొటీన్‌గా మారుతున్నాయి. అభ్యర్థులు సైతం అధినేత వస్తేనే తమ గెలుపు అవకాశాలు మెరుగుపడతాయని భావిస్తున్నారు కానీ, కేవలం వర్కింగ్ ప్రెసిడెంట్‌తో సరిపెట్టుకోవాల్సి వస్తోంది. ప్రచార శైలిలో కూడా బీఆర్ఎస్ నేతలు పాత పద్ధతులనే అనుసరిస్తున్నట్లు కనిపిస్తోంది. కేటీఆర్, హరీష్ రావు ఉదయం లేచింది మొదలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ వ్యక్తిగత ఆరోపణలకే పరిమితమవుతున్నారు. దీనివల్ల సామాన్య ప్రజలకు వారు కొత్తగా చెప్పే అంశాలేమీ కనిపించడం లేదు. గత పదేళ్ల తమ పాలనలో సాధించిన అభివృద్ధిని వివరించడం కంటే, ఎదుటివారిని విమర్శించడమే ప్రధాన అజెండాగా మార్చుకోవడం వల్ల ఓటర్లలో ఆసక్తి తగ్గుతోంది. రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా దూషించడం లేదా ప్రభుత్వ వైఫల్యాలంటూ అసంబద్ధమైన ఆరోపణలు చేయడం వల్ల ఎన్నికల ప్రచారంలో ఆశించిన స్పందన లభించడం లేదు.

మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి బలంగా వెళ్తున్నాయి. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిధిని రూ. 25 లక్షలకు పెంచడం వంటి అంశాలు సామాన్యులకు భరోసానిస్తున్నాయి. వీటితో పాటు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, స్వయం సహాయక బృందాల ద్వారా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు రుణ సదుపాయం కల్పించడం వంటి కార్యక్రమాలను రేవంత్ తన ప్రసంగాల్లో ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. తాను చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూనే, గత ప్రభుత్వ లోపాలను ఎండగట్టడంలో ఆయన సఫలీకృతమవుతున్నారు.

కేసీఆర్ హయాంలో జరిగినట్లుగా చెబుతున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, కేటీఆర్ చుట్టూ ముసురుతున్న ఫార్ములా ఈకార్ రేసు కేసు వంటి అంశాలను రేవంత్ రెడ్డి ప్రజల ముందు పెడుతున్నారు. ఈ ఆరోపణలు కేవలం రాజకీయ విమర్శలుగానే కాకుండా, విచారణా సంస్థల పర్యవేక్షణలో ఉండటంతో ప్రజలు కూడా వీటిని తీవ్రంగా పరిగణిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలకు దీటుగా రేవంత్ తన వద్ద ఉన్న అస్త్రాలను వాడుతూ, ఆ పార్టీ ముఖ్య నేతలను ఆత్మరక్షణలో పడేశారు. దీనివల్ల ప్రచార పర్వంలో కాంగ్రెస్ పైచేయి సాధిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

విచిత్రమైన విషయమేమిటంటే, రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలకు బలం చేకూర్చేలా కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత కూడా తన వాదనను వినిపిస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని, కాళేశ్వరం ప్రాజెక్టులో హరీష్ రావు పాత్రపై ఆమె చేస్తున్న వ్యాఖ్యలు పార్టీని ఇరకాటంలో పడేస్తున్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ అరాచకం జరిగిన మాట వాస్తవమేనని, తనతో పాటు తన భర్త కూడా దీనికి బాధితులమేనని ఆమె చెప్పడం గమనార్హం. ఫార్ములా కార్ రేసు కేసులో కూడా ఏసీబీ, ఈడీలకు అవసరమైన ఆధారాలు దొరికాయన్న వార్తలు కేటీఆర్ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయి.

ఇలాంటి కీలక సమయంలో రేవంత్ రెడ్డిపై చేస్తున్న ఆరోపణలను నిరూపించడానికి కేటీఆర్, హరీష్ రావుల వద్ద సరైన ఆధారాలు లేకపోవడం గమనార్హం. కేవలం 'ఊకదంపుడు' ప్రసంగాలతో పదేపదే పాత మాటలనే చెప్పడం వల్ల ప్రజలు వారిని పెద్దగా ఆదరించడం లేదు. రేవంత్ ప్రభుత్వంపై వారు చేస్తున్న విమర్శలు కేవలం రాజకీయ ఉనికి కోసమేనని జనం భావిస్తున్నారు. ప్రచారంలో ఒక స్పష్టమైన విజన్ చూపించడంలో బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వం విఫలమైందనే విమర్శలు వస్తున్నాయి. అధినేత లేని లోటు ప్రతి అడుగులోనూ స్పష్టంగా కనిపిస్తోంది.

అనారోగ్య కారణాల వల్ల లేదా ఇతర వ్యక్తిగత కారణాల వల్ల కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితమవ్వడం ఆ పార్టీ అభ్యర్థుల పాలిట శాపంగా మారింది. ప్రతి అభ్యర్థి తన నియోజకవర్గానికి ఒక్కసారైనా గులాబీ బాస్ రావాలని కోరుకుంటున్నారు. అయితే కేసీఆర్ శైలిలో ఉండే ఆ వాడి, వేడి కేటీఆర్ మాటల్లో కనిపించకపోవడం వల్ల క్యాడర్ నీరసించిపోయింది. కేటీఆర్ కేవలం నగర ప్రాంత నేతగా మిగిలిపోతుండగా, హరీష్ రావు తన పాత పంథాలోనే విమర్శలు చేస్తున్నారు. కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త ఓటర్లను ఆకర్షించే మంత్రం వీరి దగ్గర లేకపోవడమే ప్రస్తుత వైఫల్యానికి కారణం.

ప్రచార గడువు ముగియడానికి సమయం కేవలం కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉంది. రేపు అంటే 9వ తేదీ సాయంత్రం 5 గంటలకే బహిరంగ ప్రచారానికి తెర పడనుంది. ఈ కొద్ది సమయంలో కేసీఆర్ వచ్చి అద్భుతాలు చేస్తారని ఆశించడం అత్యాశే అవుతుంది. ఇప్పటి వరకు ఆయన బయటకు రాకపోవడాన్ని బట్టి చూస్తే, ఈ ఎన్నికల ప్రచార బాధ్యతలను ఆయన పూర్తిగా కేటీఆర్, హరీష్ రావులకే వదిలేసినట్లు అర్థమవుతోంది. దీంతో చివరి నిమిషంలో ఓటర్లను ప్రభావితం చేసే శక్తివంతమైన నాయకత్వం బీఆర్ఎస్‌కు లోపించినట్లయింది.

మొత్తానికి, తెలంగాణ రాజకీయ చిత్రపటంలో బీఆర్ఎస్ తన పట్టును నిలుపుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు సఫలమవుతాయా లేదా అన్నది వేచి చూడాలి. అధినేత గైర్హాజరు, సొంత నేతల మధ్య విభేదాలు, అధికార పార్టీ పథకాల దూకుడు మధ్య గులాబీ జెండా ఏ మేరకు రెపరెపలాడుతుందో ఫలితాలే నిర్ణయించాలి. కేటీఆర్, హరీష్ రావుల ప్రచార యుద్ధం ఓటర్ల మనసు గెలవలేకపోతే, ఆ పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం ఉంది. ప్రచార ముగింపు దశలో కూడా కేసీఆర్ రాకపోవడం ఆ పార్టీ శ్రేణుల్లో నిరాశను మిగిల్చింది.



## కిండర్ క్లే పాఠశాలలో
# స్పోర్ట్స్ డే వేడుకలు

**విశాల భారతి - కొత్త పేట :**



కొత్తపేట కిండర్ క్లే పాఠశాలలో ఆదివారం సాయంత్రం స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులకు రకరకాల ఆటల పోటీలు నిర్వహించారు. పిల్లల తల్లి దండ్రులకు కూడా సరదా పోటీలు నిర్వహించారు. విద్యార్థులు యోగా, సూర్య నమస్కారాలను ప్రదర్శించారు. పలు గీతాలకు నృత్యాలు చేశారు. ఆట పాటల్లో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. స్కూల్ ప్రిన్సిపల్ రజిత మోర మాట్లాడారు. క్రీడల వల్ల ఆరోగ్యం, ఆహ్లాదం, ఐకమత్యం సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు. విశాల సమన్వయం చేశారు. నాగోలు బండ్లగూడ వి స్పోర్ట్స్ అకాడమీ ప్రాంగణంలో జరిగిన ఈ ఈ వేడుకలకు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# కేసీఆర్‌కు దొంగ పుత్రుడు కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి**



సొమ్ము దండుకుందని ఆరోపించారు. అందుకే బీఆర్ఎస్ అంటే ఇప్పుడు 'బ్లాక్‌మెయిల్ రాజకీయ సమితి'గా మారిందని విమర్శించారు. ఫార్ములాఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌ను కాపాడుతున్నది బీజేపీ కాదా అని నిలదీశారు. గాంధీ కుటుంబం దేశం కోసం సర్వం త్యాగం చేసిందని, అలాంటి వారిని ఈడీ, సీబీఐ కేసులతో వేధిస్తూ అవమానించడం తగదని ముఖ్యమంత్రి హితవు పలికారు. కేసీఆర్ కుటుంబం జైలుకు వెళ్లే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లను ఉద్దేశించి సీఎం ఒక ఆసక్తికరమైన పోలికను చెప్పారు. "పిల్లగాడిని చూసి పిల్లనిస్తారా? పెళ్లి పెద్దను చూసి పిల్లనిస్తారా?" అంటూ ప్రశ్నించారు. గల్లీలో సమస్యలు ఉంటే ప్రధానమంత్రి మోదీ వచ్చి తీరుస్తారా అని అడిగారు. స్థానికంగా ఉండి, మీ కష్టసుఖాల్లో పాలుపంచుకునే నాయకులను గెలిపించుకోవాలని సూచించారు. మోదీ ఫోటోను చూసి ఓటు వేయాలని బీజేపీ కోరడం హాస్యాస్పదమని, స్థానిక అభివృద్ధికి స్థానిక నాయకత్వమే ముఖ్యమని స్పష్టం చేశారు. తన వద్దకు వచ్చి సంతకాలు చేయించుకునే చనువు ఉన్న నాయకులను గెలిపిస్తేనే పనులు వేగంగా జరుగుతాయని, మోదీ ఎన్నడూ భూపాలపల్లి రారని గుర్తు చేశారు. జిల్లాల రద్దుపై జరుగుతున్న ప్రచారాన్ని సీఎం తీవ్రంగా ఖండించారు. భూపాలపల్లి జిల్లా ఎక్కడికీ పోదని, దాన్ని రద్దు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని భరోసా ఇచ్చారు. కొందరు రాజకీయ లబ్ధి కోసం విషం చిమ్ముతున్నారని, ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేయాల్సి వస్తే ప్రజలతో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటామన్నారు. మెడికల్ బోర్డు విషయంలో అబద్ధాలు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల కష్టార్జితం వల్లే ఈ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, కార్మికుల ప్రయోజనాలను కాపాడటంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని ఉద్ఘాటించారు.

గత పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులకు మాత్రం విలాసవంతమైన ఫామ్ హౌస్‌లు వచ్చాయి కానీ, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు రాలేదని ధ్వజమెత్తారు. 200414 మధ్య ఇందిరమ్మ పాలనలో లక్షలాది ఇళ్లు కట్టించి ఇచ్చామని, అదే స్ఫూర్తితో ఇప్పుడు మళ్లీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ఇప్పటికే మొదటి విడత పనులు జరుగుతున్నాయని, ఏప్రిల్ తర్వాత రెండో విడత నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఉన్న ఊర్లో బీఆర్ఎస్‌కు, ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊర్లో కాంగ్రెస్‌కు ఓట్లు పడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ సంస్కృతిని కాపాడటంలో తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం వివరించారు. సమ్మక్కసారలమ్మ జాతరను దక్షిణ కుంభమేళాగా అత్యంత వైభవంగా నిర్వహించామని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామని చెప్పారు. బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న పుణ్యక్షేత్రాలను కలుపుతూ ఆధ్యాత్మిక పర్యాటక కారిడార్‌ను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. అటవీ ప్రాంతాల్లో పర్యాటకులను ఆకర్షించేలా రిసార్ట్‌లను నిర్మిస్తామన్నారు. భూపాలపల్లి, వరంగల్ ప్రాంతాలకు ఉన్న చారిత్రక ప్రాధాన్యతను కాపాడుతూనే, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమాలకు ఊపిరి పోసిందని ప్రశంసించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, ఉద్యమ నేత ప్రొఫెసర్ జయశంకర్ వంటి మహనీయులను ఈ గడ్డ దేశానికి అందించిందని సీఎం స్మరించుకున్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర అజరామరమని కొనియాడారు. వారి త్యాగాలను స్మరిస్తూనే, ప్రస్తుత ప్రభుత్వం వారి సంక్షేమం కోసం పని చేస్తోందని తెలిపారు. భూపాలపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం అంటే అది సామాన్య ప్రజల విజయమని అభివర్ణించారు. అభివృద్ధి పనుల విషయంలో రాజకీయాలకు తావులేదని, ప్రజా సంక్షేమమే పరమావధిగా తమ పాలన సాగుతుందని వివరించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా సభలో ప్రసంగిస్తూ భూ సమస్యలపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో చాలా మందికి భూములున్నా అమ్ముకోవడానికి, ఇతర అవసరాలకు వినియోగించుకోవడానికి సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయని గుర్తించామన్నారు. ధరణి పోర్టల్‌లో ఉన్న లోపాలను సవరించి, ప్రతి పేదవాడి భూ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన విజయం ప్రభుత్వ పాలనకు నిదర్శనమని చెప్పారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజల అవసరాలకు అనుగుణంగానే నిర్ణయాలు ఉంటాయని స్పష్టం చేశారు. రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మరోవైపు, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో హరీష్ రావు రోడ్ షో నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డికి తిట్లు తిట్టడం తప్ప అభివృద్ధిపై కనీస అవగాహన లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎంఐఎం పార్టీ అవకాశవాద రాజకీయాలు చేస్తోందని, మహారాష్ట్రలో బీజేపీతో చేతులు కలిపి మేయర్ స్థానాన్ని పంచుకుందని విమర్శించారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని హరీష్ రావు పిలుపునిచ్చారు. మొత్తానికి తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం పీక్స్‌కు చేరింది. ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డి బీజేపీబీఆర్ఎస్ బంధాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తుంటే, మరోవైపు హరీష్ రావు కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నారు. కిషన్ రెడ్డి చుట్టూ తిరుగుతున్న అరెస్టుల రాజకీయం రాబోయే రోజుల్లో ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాలి. ఇరు పార్టీల నేతలు ఒకరిపై ఒకరు చేసుకుంటున్న ఘాటు వ్యాఖ్యలతో రాష్ట్ర రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఓటరు తీర్పు ఎటువైపు ఉంటుందో మున్సిపల్ ఫలితాలే తేల్చనున్నాయి.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచుకున్నాయి

- కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి
- ఖమ్మం క్రాస్ రోడ్ నుంచి హుజూర్‌నగర్ వరకు భారీ బైక్ ర్యాలీ
- కేంద్ర నిధులతో కోదాడను మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం
- బీజేపీకి భయపడే ఆ రెండు పార్టీలు లోపాయికారీ ఒప్పందం చేసుకున్నాయి
- రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైంది
- అభివృద్ధి కావాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిందే.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ రాజకీయ క్షేత్రంలో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమైన భారతీయ జనతా పార్టీ తన ప్రచార పర్వాన్ని ఉధృతం చేసింది. కోదాడ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పాల్గొని ప్రత్యర్థి పార్టీలపై నిప్పులు చెరిగారు. ఖమ్మం క్రాస్ రోడ్ నుంచి హుజూర్‌నగర్ క్రాస్ వరకు వేలాది మంది కార్యకర్తలతో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ నియోజకవర్గంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. కాషాయ జెండాల రెపరెపలు, కార్యకర్తల నినాదాల మధ్య సాగిన ఈ ర్యాలీ కోదాడ పురవీధులను హోరెత్తించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రామచందర్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర పునర్నిర్మాణం పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ గత పదేళ్లలో రాష్ట్రాన్ని ఏ విధంగా దోచుకుందో ప్రజలందరికీ తెలుసని రామచందర్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఏమీ తక్కువ తినలేదని, అధికారంలో ఉన్నప్పుడు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందని ఆయన దుయ్యబట్టారు. ఈ రెండు పార్టీలు నాణేనికి ఉన్న రెండు పార్శ్వాల వంటివని, ఎన్నికల సమయంలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నట్లు నటించినా, తెర వెనుక మాత్రం ఇద్దరూ ఒకటేనని ఎద్దేవా చేశారు. ప్రజలను మభ్యపెట్టడమే లక్ష్యంగా సాగుతున్న ఈ రాజకీయ డ్రామాలను తెలంగాణ సమాజం గమనిస్తోందని, త్వరలోనే వీరికి బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కోదాడ నియోజకవర్గం అభివృద్ధిలో దశాబ్దాల కాలం వెనకబడి ఉండటానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల అసమర్థతే కారణమని రామచందర్‌రావు ఆరోపించారు. ఈ ప్రాంతానికి రావాల్సిన సాగునీరు, మౌలిక వసతుల కల్పనలో స్థానిక నేతలు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. కేవలం తమ వ్యక్తిగత సంపాదనపై ఉన్న శ్రద్ధ, ప్రజల సమస్యలపై లేదని విమర్శించారు. ఒకప్పుడు అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన కోదాడ, నేడు సమస్యల వలయంలో చిక్కుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలంటే ఒక్క భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని, కమలం గుర్తుపై ఓటు వేసి మార్పుకు శ్రీకారం చుట్టాలని ఆయన స్థానిక ఓటర్లను కోరారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విపక్షాలు ఏకమవుతున్నాయని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తూ, తమ సొంత పథకాలుగా ప్రచారం చేసుకుంటోందని దుయ్యబట్టారు. కోదాడ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు తీసుకువస్తానని ఆయన హామీ ఇచ్చారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మౌలిక సదుపాయాల కల్పన, విద్యా వైద్య రంగాల బలోపేతమే బీజేపీ ప్రధాన అజెండా అని స్పష్టం చేశారు. కేంద్రంలో ఉన్న శక్తివంతమైన నాయకత్వంతోనే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఆయన వివరించారు. బీజేపీ బలాన్ని చూసి తట్టుకోలేకనే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్నాయని రామచందర్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుంటూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని, కానీ లోలోపల మాత్రం బీజేపీని అడ్డుకోవడమే లక్ష్యంగా పని చేస్తున్నారని ఆరోపించారు. మోదీ ప్రభంజనం తెలంగాణలో మొదలైందని, దీన్ని ఆపడం ఎవరి తరం కాదని ఆయన హెచ్చరించారు. అరాచక పాలనను అంతం చేయడమే లక్ష్యంగా బీజేపీ సైనికులు పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న పార్టీలకు ఈ ఎన్నికల్లో పాతాళానికి తొక్కాలని ప్రజలను కోరారు.

తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ఆ మార్పు కేవలం బీజేపీ ద్వారానే సాధ్యమని రామచందర్‌రావు నొక్కి చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని, మహిళలకు రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడితే అరెస్టులు చేస్తున్నారని, ఇది నియంతృత్వ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. కోదాడ నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులని, గతంలో అనేక పోరాటాలకు వేదికైన ఈ గడ్డపై ఇప్పుడు అవినీతి పార్టీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. యువత మేల్కొని రాష్ట్ర భవిష్యత్తు కోసం కమలం పార్టీకి అండగా నిలవాలని, బంగారు తెలంగాణ నిర్మాణం బీజేపీతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

నేడు తెలంగాణలో ఉన్న పరిస్థితులు గమనిస్తే సామాన్యుడికి న్యాయం జరగడం లేదని, కేవలం పాలక పక్ష అనుయాయులకే పనులు జరుగుతున్నాయని రామచందర్‌రావు విమర్శించారు. పేదలకు ఇళ్లు, రైతులకు భరోసా ఇవ్వడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. కేంద్ర పథకాలు నేరుగా ప్రజలకు అందకుండా అడ్డుకట్ట వేస్తున్నారని, ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఇకపై సహించేది లేదని హెచ్చరించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే అభివృద్ధి పరుగులు పెడుతుందని, ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ లక్ష్య సాధనలో కోదాడ ప్రజలు తమ వంతు సహకారం అందించి బీజేపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన కోదాడలో రవాణా వ్యవస్థ మెరుగుపడాల్సిన అవసరం ఉందని, జాతీయ రహదారుల అనుసంధానంతో పాటు స్థానిక రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని కేవలం ఓటు బ్యాంకుగా చూశారే తప్ప, ఇక్కడి రైతుల ఇబ్బందులను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. భవిష్యత్తు తరాల బాగు కోసం బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని, కులమతాలకు అతీతంగా అందరినీ కలుపుకుని అభివృద్ధి చేస్తామని రామచందర్‌రావు భరోసా ఇచ్చారు. సభకు హాజరైన భారీ జనసందోహాన్ని చూస్తుంటే మార్పు ఖాయమనిపిస్తుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. యువతలో ఉన్న ఈ ఊపు, ఉత్సాహం ఎన్నికల వరకు కొనసాగాలని, ప్రతి ఇంటికీ వెళ్లి మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వివరించాలని కార్యకర్తలకు సూచించారు. సోషల్ మీడియా వేదికగా విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని కోరారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టిన పార్టీలకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రామచందర్‌రావు గుర్తు చేశారు.

# మిర్యాలగూడ సీఎం సభ విజయవంతం

- కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు
- జిల్లా నలుమూలల నుంచి భారీగా హాజరు
- సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌కు కరతాళ హర్షం
- పోలీసుల కట్టుదిట్టమైన భద్రత
- సభకు తరలివచ్చిన వారికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు

**విశాలభారతి, నల్లగొండ:**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు సమీపంలో బుధవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సీఎం భారీ బహిరంగ సభ విజయవంతమైంది. సభకు ఉమ్మడి జిల్లా నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు భారీగా తరలివచ్చారు. సభలో సీఎం ప్రసంగం ఆద్యంతం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపేలా సాగింది. పదేండ్ల బీఆర్ ఎస్ పాలనలో నల్లగొండ జిల్లాకు జరిగిన అన్యాయాన్ని సీఎం పూసగుచ్చినట్టు వివరించారు. పేదల కోసం ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, మహిళల అభ్యున్నతి కోసం రూపొందించిన పథకాలను ఏకరువు పెట్టగా సభకు వచ్చిన మహిళలు చప్పట్లతో హర్షం ప్రకటించారు. ప్రతిపక్షాలపై సీఎం రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో మండిపడగా కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ఈలలు, చప్పట్లతో సభా ప్రాంగణం మొత్తం హోరెత్తింది. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీరుపై విమర్శలు గుప్పించినప్పుడు పలువురు అభిమానులు బ్యాండు మోగించి, బూరలు ఊది సంతోషం వ్యక్తం చేశారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పోలీసులు పట్టిష్ట బందోబస్తు నిర్వహించారు. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సీఎం సభ విజయవంతంగా ముగియడంతో ఉన్నతాధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. సభకు భారీగా తరలివచ్చిన మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించాలి

**విశాలభారతి, యాదాద్రి భువనగిరి:**

ఎన్నికల్లో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని మినీ మీటింగ్ హాల్‌లో ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో పోలింగ్ సరళిని సూక్ష్మ స్థాయిలో పరిశీలించేందుకు నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించి, మాట్లాడారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించడం సాధ్యమవుతుందని తెలిపారు. ముఖ్యంగా పోలింగ్‌కు ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు చేరుకుని పోలింగ్ సిబ్బందికి అందించే సామగ్రి సక్రమంగా అందిందా లేదా అన్నది పరిశీలించాలని సూచించారు. అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. నిబంధనల ప్రకారం మాక్ పోలింగ్ నిర్వహించారా లేదా అన్నది పరిశీలించాలని, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా చూడాలని తెలిపారు. పోలింగ్ ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

## పీ.ఎం.శ్రీ నిధులను సద్వినియోగం చేయాలి

### అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**విశాలభారతి యాదాద్రి భువనగిరి:**

పీ.ఎం.శ్రీ (PM SHRI) పథకం కింద పాఠశాలలకు మంజూరైన నిధులను నిబంధనల మేరకు తప్పనిసరిగా సద్వినియోగం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని మినీ మీటింగ్ హాల్‌లో పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హెడ్మాస్టర్లు, ప్రత్యేక అధికారులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఎం శ్రీ పథకం పరిధిలో ఉన్న పాఠశాలల్లో యోగా, సైన్స్, గణిత ప్రయోగాలకు అవసరమైన పరికరాల కొనుగోలు, విద్యార్థులకు విజ్ఞాన, పరిశ్రమల అవగాహన పర్యటనలు, కళలు-హస్తకళల వంటి సహపాఠ్య, పాఠ్యేతర కార్యక్రమాల నిర్వహణకు మంజూరైన నిధులను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద ఉన్న 25 పాఠశాలలకు సంబంధించిన గ్రాంట్ బిల్లులను ఆన్లైన్‌లో సమర్పించాలని, వాటిని ట్రెజరీ అధికారులు నిబంధనల మేరకు త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు. పీఎం శ్రీ పాఠశాలల్లో అన్ని కార్యక్రమాలు నిర్ణీత కాలవ్యవధిలో సక్రమంగా అమలయ్యేలా ప్రధానోపాధ్యాయులతో నిరంతర సమన్వయం పాటించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. జిల్లాలో ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాలకు తక్కువగా దరఖాస్తులు రావడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, అర్హత గల ప్రతి విద్యార్థి తప్పనిసరిగా దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్వరలో పాఠశాలల వారీగా సమీక్ష నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడిని నోడల్ అధికారిగా నియమించి, యుద్ధప్రాతిపదికన ఉపకార వేతనాల దరఖాస్తులు పూర్తి చేయాలని కోరారు. జిల్లాలో ATCలుగా మార్చిన ITIలలో ప్రవేశపెట్టిన కొత్త కోర్సుల వివరాలను విద్యార్థులకు విస్తృతంగా తెలియజేయాలని, అలాగే మార్చి నెలలో దేశవ్యాప్తంగా 3వ తరగతి విద్యార్థులకు నిర్వహించే **FLS (ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ)**పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, ట్రెజరీ అధికారి మోహన్, అదనపు సాంఘిక సంక్షేమ అధికారి, మండల విద్యాధికారులు, పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటుకు నోటు కేసు రిపోర్టులు సేఫ్

- నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం ఉదయం స్వల్ప అగ్నిప్రమాదం
- కీలక ఆధారాలు కాలిపోయాయంటూ సోషల్ మీడియాలో భారీ ప్రచారం
- రూమర్లను కొట్టిపారేసిన ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ శిఖా గోయల్
- 'ఓటుకు నోటు' ఫైళ్లు ఇప్పటికే కోర్టుకు చేరాయని వెల్లడి
- ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన ఆధారాలన్నీ సేఫ్
- డేటా రికవరీ చేసే టెక్నాలజీ తమ దగ్గర ఉందని స్పష్టీకరణ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్)లో శనివారం ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగడం నగరాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే సోషల్ మీడియాలో రకరకాల కథనాలు వైరల్ అయ్యాయి. ముఖ్యంగా రాజకీయ సంచలనం సృష్టించిన 'ఓటుకు నోటు', 'ఫోన్ ట్యాపింగ్' వంటి హైప్రొఫైల్ కేసుల ఆధారాలు ఈ ప్రమాదంలో బూడిదయ్యాయంటూ నెటిజన్లు రకరకాలుగా చర్చించుకోవడం మొదలుపెట్టారు. అయితే ఈ గందరగోళానికి తెరదించుతూ ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ శిఖా గోయల్ అధికారికంగా పూర్తి క్లారిటీ ఇచ్చారు. శనివారం ఉదయం సుమారు 10:08 గంటల సమయంలో ల్యాబ్‌లోని సీజ్డ్ ప్రాపర్టీస్ విభాగంలో మంటలు మొదలయ్యాయి. అక్కడే ఉన్న సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికీ, అవి వేగంగా ల్యాబ్‌లోని శిక్షణా కేంద్రానికి విస్తరించాయి. ల్యాబ్‌లో ఉండే రసాయనాలు, ఫైళ్ల వల్ల మంటలు త్వరగా వ్యాపించినా, అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి



గాయాలు కాలేదని అధికారులు ధ్రువీకరించారు. ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు కానీ, ఆ తర్వాతే అసలు వివాదం మొదలైంది.

ముఖ్యంగా తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపిన 2015 నాటి 'ఓటుకు నోటు' కేసుకు సంబంధించిన ఆధారాలు ఈ ప్రమాదంలో కాలిపోయాయనే ప్రచారం జోరుగా సాగింది. దీనిపై శిఖా గోయల్ స్పందిస్తూ, ఆ ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని తేల్చి చెప్పారు. ఈ కేసుకు సంబంధించి మొత్తం 16 మెటీరియల్ ఆబ్జెక్టులను తాము 2015లోనే స్వీకరించామని, వాటిని పూర్తిగా విశ్లేషించిన తర్వాత 2021 మార్చిలోనే ఏసీబీ కోర్టుకు తిరిగి అప్పగించామని ఆమె వివరించారు. అంటే, ప్రమాదం జరిగిన సమయానికి ఆ కేసుకు సంబంధించిన ఒక్క ఆధారం కూడా ల్యాబ్‌లో లేదని స్పష్టమైంది.

అదేవిధంగా, ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'ఫోన్ ట్యాపింగ్' కేసు గురించి కూడా ఆమె కీలక వివరాలు వెల్లడించారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ క్రైమ్ నెంబర్ 243/2024 కేసుకు సంబంధించి, మార్చి 2024 నుంచి జనవరి 2026 మధ్య కాలంలో మొత్తం 132 మెటీరియల్ ఆబ్జెక్టులు ఎఫ్ఎస్ఎల్‌కు వచ్చాయి. వాటిని తాము అత్యంత జాగ్రత్తగా భద్రపరిచామని, ఆ వస్తువులన్నీ ఇప్పుడు సురక్షితంగా ఉన్నాయని ఆమె హామీ ఇచ్చారు. రూమర్లు చెబుతున్నట్టుగా ఏ ఒక్క కీలక సాక్ష్యం కూడా ఈ ప్రమాదంలో ధ్వంసం కాలేదని చెప్పారు.

ప్రస్తుతం ల్యాబ్‌లో కొన్ని అనాలసిస్ డాక్యుమెంట్లు మాత్రమే అగ్నికి ఆహుతయ్యాయని, అవి కూడా కేవలం ఆఫీసు రికార్డుల కోసం ఉంచుకున్న కాపీలు మాత్రమేనని అధికారులు తెలిపారు. ఏవైనా కేసుల ఒరిజినల్ డాక్యుమెంట్లు ఎప్పుడూ సంబంధిత కోర్టుల దగ్గరే భద్రంగా ఉంటాయని, ల్యాబ్‌లో జరిగిన నష్టం వల్ల విచారణకు ఎటువంటి ఆటంకం కలగదని శిఖా గోయల్ వివరించారు. ఒకవేళ పొరపాటున ఏవైనా డిజిటల్ లేదా ఫిజికల్ డాక్యుమెంట్లు దెబ్బతిన్నా, వాటిని తిరిగి పొందేందుకు (డేటా రికవరీ) అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తమ వద్ద ఉందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

ఈ జనరేషన్‌లో సోషల్ మీడియా ప్రభావం ఎంత ఎక్కువగా ఉంటుందో తెలుసు కాబట్టే, అవాస్తవాలను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని ల్యాబ్ అధికారులు విజ్ఞప్తి చేశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై ఫోరెన్సిక్ టీమ్స్ ఇప్పటికే విచారణ చేపట్టాయి. షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగాయా లేక మరేదైనా కారణం ఉందా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఏదేమైనా, కీలక కేసుల డేటా సురక్షితంగా ఉందన్న వార్తతో విచారణా సంస్థలు కూడా ఊపిరి పీల్చుకున్నాయి. కాలిపోయిన డాక్యుమెంట్ల కాపీలను మళ్లీ తయారు చేసే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. ఎఫ్ఎస్ఎల్ బృందం అత్యంత నిబద్ధతతో పనిచేస్తోందని, ఆధారాల భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని డైరెక్టర్ పునరుద్ఘాటించారు. నివేదికలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని, నిర్ణీత సమయానికి వాటిని కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న అధికారులు వివరణ ఇచ్చిన తర్వాత కూడా ఇంకా తప్పుడు వార్తలను వ్యాప్తి చేయడం సరికాదని ఆమె హెచ్చరించారు.

ఘటన జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తత వల్ల పెను ప్రమాదం తప్పింది. ల్యాబ్‌లో ఉండే విలువైన పరికరాలు, శాస్త్రీయ విశ్లేషణ చేసే యంత్రాలకు ఎటువంటి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. శిక్షణా కేంద్రంలోని పాత ఫైళ్లు ఉన్న చోట మాత్రమే మంటల ప్రభావం ఎక్కువగా ఉందని, ప్రస్తుత కేసుల విచారణ జరిగే విభాగాలకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని ప్రాథమికంగా గుర్తించారు. ఫోరెన్సిక్ ఆధారాలు అనేవి ఏ కేసులోనైనా అత్యంత కీలకం, అందుకే వాటి భద్రతకు పకడ్బందీ ఏర్పాటు ఉన్నాయని శిఖా గోయల్ పేర్కొన్నారు.

సాంకేతిక యుగంలో డేటా బ్యాకప్ అనేది చాలా సాధారణ విషయం. ఎఫ్ఎస్ఎల్ వంటి ప్రభుత్వ సంస్థలు ప్రతి చిన్న విషయాన్ని డిజిటలైజ్ చేస్తాయి కాబట్టి, భౌతిక పత్రాలు కాలిపోయినా సమాచారం సురక్షితంగానే ఉంటుందని నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో ఎఫ్ఎస్ఎల్ పాత్ర కీలకమని, ఇటువంటి చిన్న చిన్న ప్రమాదాలు జరిగినప్పుడు ఆధారాల భద్రతపై అనవసర భయాలు సృష్టించడం సమంజసం కాదని ప్రభుత్వం భావిస్తోంది. మొత్తానికి, నాంపల్లి ఎఫ్ఎస్ఎల్ అగ్నిప్రమాదం కేవలం ఒక ప్రమాదమే తప్ప, దీని వెనుక ఎటువంటి కుట్ర లేదని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. రూమర్లకు చెక్ పెడుతూ డైరెక్టర్ ఇచ్చిన వివరణతో గందరగోళానికి ఫుల్ స్టాప్ పడింది. నిందితులను శిక్షించేందుకు అవసరమైన శాస్త్రీయ సాక్ష్యాలు అన్నీ కోర్టుల వద్ద లేదా ల్యాబ్‌లో సురక్షితంగా ఉన్నాయని అధికార యంత్రాంగం స్పష్టం చేసింది. ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా ఫైర్ సేఫ్టీ ఆడిట్ కూడా నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు.

# ఉచిత బస్సు తప్ప అన్నీ తుస్సే..!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని బచ్చుగూడెంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని సర్కార్ గడిచిన కాలంలో ప్రజలకు చేసిందేమీ లేదని, కేవలం మాటలతోనే కాలక్షేపం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, సామాన్య ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ నాయకులకు ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఆయన ఓటర్లను కోరారు. రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, ప్రజల కష్టాలు రెట్టింపయ్యాయని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరును విశ్లేషిస్తూ హరీశ్‌రావు ఒక ఆసక్తికరమైన పోలికను తెరపైకి తెచ్చారు. రేవంత్ సర్కార్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని గొప్పలు చెప్పుకుంటున్నారని, కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని ఎద్దేవా చేశారు. 'బస్సు ప్రయాణం తప్ప మిగిలిన పాలన అంతా తుస్సు' అన్నట్లుగా తయారైందని ఆయన సెటైర్లు వేశారు. ఆడబిడ్డలకు ఉచిత బస్సు అని చెప్పి సంబరపడే లోపే, వారి భర్తలకు టికెట్ ధరలు పెంచి ప్రభుత్వం మరో రూపంలో వసూలు చేస్తోందని ధ్వజమెత్తారు. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కునే పద్ధతిని కాంగ్రెస్ అవలంబిస్తోందని, ఇది ప్రజలను వంచించడమేనని ఆయన ఘాటుగా విమర్శించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలైన అనేక ప్రజాకర్షక పథకాలను ప్రస్తుత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అటకెక్కించిందని హరీశ్‌రావు ఆరోపించారు. పేద గర్భిణీలకు అండగా ఉన్న కేసీఆర్ కిట్, పండుగ పూట ఆడపడుచుల ముఖాల్లో వెలుగులు నింపిన బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీ, ఉచిత చేప పిల్లల పంపిణీ వంటి పథకాలను బంద్ చేశారని మండిపడ్డారు. చివరికి విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కూడా సరిగా అమలు చేయడం లేదని విమర్శించారు. అన్నీ బంద్ పెట్టి పాలనను గాలికొదిలేసిన రేవంత్ రెడ్డికి ప్రజల కష్టాలు పట్టడం లేదని, కేవలం రాజకీయ కక్షసాధింపులకే ప్రాధాన్యం ఇస్తున్నారని దుయ్యబట్టారు.

పెన్షన్ల విషయంలో కాంగ్రెస్ ఆడిన నాటకాలను హరీశ్‌రావు ఎండగట్టారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం గౌరవప్రదంగా రూ. 2000 పెన్షన్ అందిస్తే, తాము అధికారంలోకి వస్తే దాన్ని రూ. 4000 చే



స్తామని రేవంత్ రెడ్డి నమ్మబలికారని గుర్తు చేశారు. తీరా అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తడం లేదని, వృద్ధులను, వితంతువులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన పెన్షన్ ఎప్పుడు ఇస్తారో చెప్పలేని స్థితిలో ప్రభుత్వం ఉందని, కేవలం ఓట్ల కోసమే అబద్ధపు హామీలు ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ చెప్పే మాటలకు, చేసే పనులకు పొంతన ఉండదని, వారివి ఉత్త మాటలేనని ప్రజలు గ్రహించాలని ఆయన హితవు పలికారు. మహిళా సాధికారత గురించి మాట్లాడే కాంగ్రెస్ నేతలు, వారికి ఇస్తామన్న నెలకు రూ. 2500 ఆర్థిక సాయం ఏమైందని నిలదీశారు. ప్రతి అక్కాచెల్లెమ్మకు ఈ నగదు ఇస్తామని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ, ఇప్పుడు ఆ పథకం గురించి మాట్లాడటమే మానేసిందని విమర్శించారు. అలాగే ఆడపిల్లల పెళ్లిళ్లకు 'మహాలక్ష్మి' పథకం కింద తులం బంగారం ఇస్తామన్న హామీ కూడా బుట్టదాఖలైందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏ ఒక్క మహిళకూ ఇప్పటివరకు తులం బంగారం అందలేదని, ఇలాంటి అబద్ధాలతో అధికారాన్ని చేజిక్కించుకున్న వారికి రాబోయే ఎన్నికల్లో ఓటర్లు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతను కూడా కాంగ్రెస్ సర్కార్ నట్టేట ముంచిందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు నోటిఫికేషన్ల విషయంలో కాలయాపన చేస్తోందని విమర్శించారు. నిరుద్యోగుల ఆశలతో ఆడుకుంటున్న రేవంత్ రెడ్డికి యువత సెగ తగలక తప్పదని హెచ్చరించారు. ఉద్యోగాల భర్తీలో పారదర్శకత లేదని, కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ మార్క్ పాలన అంటేనే మోసమని, వారు చేసే ప్రతి పని వెనుక రాజకీయ స్వార్థం దాగి ఉంటుందని, ఇది రాష్ట్ర భవిష్యత్తుకు ఏమాత్రం మంచిది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ అస్తిత్వం గురించి మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డ తల్లి చేతిలో ఎంత పదిలంగా ఉంటుందో, తెలంగాణ రాష్ట్రం కూడా కేసీఆర్ చేతిలో ఉంటేనే అంత సురక్షితంగా ఉంటుందని హరీశ్‌రావు భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం పరితపించే నాయకుడు కేసీఆర్ మాత్రమేనని, ఆయన హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని కొనియాడారు. తెలంగాణను సాధించిన వ్యక్తిగా, దాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. మళ్లీ ఆ సువర్ణ యుగం రావాలంటే బీఆర్ఎస్ బలోపేతం కావాలని, ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత రాజకీయ పరిణామాలను గమనిస్తుంటే, మరో రెండేళ్లలో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ప్రజలే స్వచ్ఛందంగా చెప్పుకుంటున్నారని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పుడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో గెలిచే కౌన్సిలర్లు ఐదేళ్ల పాటు పదవిలో ఉంటారని, అంటే రెండేళ్ల తర్వాత వారు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పని చేయాల్సి ఉంటుందని కీలక వ్యాఖ్యలు చేశారు. అందుకే అభివృద్ధి కొనసాగాలన్నా, వార్డుల్లో సమస్యలు తీరాలన్నా బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించుకోవాలని సూచించారు. దూరదృష్టితో ఆలోచించి ఓటు వేయాలని, అప్పుడే స్థానిక సంస్థలకు పూర్వ వైభవం వస్తుందని ఆయన ప్రజలకు వివరించారు. ఇంద్రేశం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని, పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని హరీశ్‌రావు కోరారు. ఇక్కడి అభివృద్ధి బాధ్యతను, ప్రజలు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యల పరిష్కారాన్ని తాను స్వయంగా పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేస్తే అది వృథా ప్రయాస అవుతుందని, ఎందుకంటే ఆ పార్టీకి ప్రజల సంక్షేమంపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. స్థానికంగా ఉన్న మౌలిక సదుపాయాల కల్పన నుండి నిధుల మంజూరు వరకు ప్రతి విషయంలోనూ తాము అండగా ఉంటామని, బీఆర్ఎస్ గెలుపుతోనే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఆయన భరోసా ఇచ్చారు.

# రేవంత్ కోసమే ల్యాబ్ తగులబెట్టారు

**మొదటిపేజీ తరువాయి**

ముఖ్యంగా రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే, ఏది యాదృచ్ఛికంగా జరగడం లేదని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం కోసం హనుమకొండకు వచ్చిన కేటీఆర్, అక్కడ మీడియాతో మాట్లాడుతూ నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టార్గెట్ చేశారు. రాష్ట్రమంతా ఎన్నికల హడావుడిలో ఉంటే, ముఖ్యమంత్రి మాత్రం అడ్డదారిలో తన పాత కేసుల నుంచి బయటపడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వ ఆస్తులను లేదా కీలకమైన ఆధారాలను పణంగా పెట్టడం సరైన పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. ఈ తరం యువతకు రాజకీయాలంటే కేవలం ఓట్లు మాత్రమే కాదు, జవాబుదారీతనం కూడా అని కేటీఆర్ తన ప్రసంగంలో స్పష్టం చేశారు. ఓటుకు నోటు కేసు అనేది తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటికీ ఒక సెన్సేషనల్ ఇష్యూ. ఆ కేసు ఇప్పుడు చివరి దశకు చేరుకుందని, తీర్పు వచ్చే సమయం దగ్గర పడటంతోనే రేవంత్ రెడ్డి భయపడుతున్నారని కేటీఆర్ విశ్లేషించారు. ఆ కేసులో కీలకమైన ఆడియో, వీడియో రికార్డింగ్‌లు ఎఫ్ఎస్ఎల్‌లో ఉండటమే ఈ అగ్నిప్రమాదానికి అసలు కారణమని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. సాక్ష్యాలను మాయం చేసేందుకు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని, అందుకే ఈ అగ్నిప్రమాదం ప్లాన్ ప్రకారం జరిగిందని ఆయన ఘాటుగా విమర్శించారు. నేరస్థులెవరో బయటకు రావాలంటే లోతైన విచారణ అవసరమని చెప్పారు.

ఈ అగ్నిప్రమాదం వెనుక ఉన్న మిస్టరీని ఛేదించాలంటే సాధారణ పోలీసు విచారణ సరిపోదని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వానికి ఈ విషయంలో చిత్తశుద్ధి ఉంటే వెంటనే రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. నిందితులు ఎంతటి వారైనా శిక్ష పడాలని, అప్పుడే ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఫోరెన్సిక్ రిపోర్టులు తారుమారైతే నేరస్తులు తప్పించుకునే అవకాశం ఉందని, ఇది రాష్ట్ర శాంతిభద్రతలకే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ఫైళ్లు కాలిపోయాయని చెప్పడం ద్వారా అసలు నిజాన్ని దాచలేరని ఆయన స్పష్టం చేశారు. కేటీఆర్ తన విమర్శలను కేవలం రాష్ట్ర ప్రభుత్వానికే పరిమితం చేయకుండా కేంద్రం



తీరును కూడా ఎండగట్టారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో ఈడీ సోదాలు జరిగి దాదాపు ఏడాదిన్నర గడిచినా, ఇప్పటి వరకు ఒక్క కేసు కూడా నమోదు కాకపోవడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విచారణ సంస్థలు కేవలం బెదిరింపులకే పరిమితం అవుతున్నాయా అని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు ఎందుకు మౌనంగా ఉంటోందో ప్రజలు గమనిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. విచారణలో పారదర్శకత లేకపోతే వ్యవస్థల మీద నమ్మకం పోతుందని హెచ్చరించారు. సింగరేణి సంస్థలో జరుగుతున్న అవకతవకలు, కుంభకోణాల గురించి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కేంద్రం స్పందించకపోవడం వెనుక లోపాయికారీ ఒప్పందం ఉందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నా పట్టించుకోని కేంద్ర మంత్రులు తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు. సింగరేణి కార్మికుల కష్టాన్ని కొందరు రాజకీయ నాయకులు దోచుకుంటున్నారని, దీనిపై తాము పోరాటం ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అవినీతికి వ్యతిరేకంగా మాట్లాడే బీజేపీ నేతలు, క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని కేటీఆర్ తన మాటలతో ఎటాక్ చేశారు.

మున్సిపల్ ఎన్నికల వేళ ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలని కేటీఆర్ కోరారు. ఒకవైపు అభివృద్ధి పేరుతో వస్తున్న మోసపూరిత వాగ్దానాలు, మరోవైపు వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న కుట్రల మధ్య యుద్ధం జరుగుతోందని ఆయన అభివర్ణించారు. మురికి పనులతో రాజకీయం చేసే వారికి బుద్ధి చెప్పే సమయం దగ్గర పడిందని, ప్రజలు ఇచ్చే తీర్పుతోనే అహంకారం తగ్గుతుందని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నగరం తన ప్రతిష్టను కాపాడుకోవాలంటే ఇలాంటి చీకటి రాజకీయాల నుంచి విముక్తి పొందాలని ఆయన పిలుపునిచ్చారు. యువత ఈ పరిణామాలను గమనించి సోషల్ మీడియా వేదికగా నిలదీయాలని కోరారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఏ చర్యను బీఆర్ఎస్ సహించదని కేటీఆర్ పునరుద్ఘాటించారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ప్రజల తరఫున గొంతుక వినిపిస్తూనే ఉంటామని చెప్పారు. ఎఫ్ఎస్ఎల్ ప్రమాదంలో కాలిపోయింది కేవలం కాగితాలు మాత్రమే కాదని, అది ప్రజల నమ్మకం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రాష్ట్రానికి గుండెకాయ వంటి ఫోరెన్సిక్ ల్యాబ్‌లోనే భద్రత లేకపోతే సామాన్యులకు రక్షణ ఎక్కడిదని ప్రశ్నించారు. ఈ ఘటనపై సమగ్ర నివేదికను ప్రజల ముందు ఉంచే వరకు తాము విశ్రమించబోమని ఆయన హెచ్చరించారు. రాజకీయాల్లో నైతికత ముఖ్యం కానీ, ఇప్పుడున్న పరిస్థితుల్లో అది కరువైందని కేటీఆర్ అన్నారు. తన స్వలాభం కోసం వ్యవస్థలను వాడుకోవడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని ఆయన మండిపడ్డారు. తెలంగాణ సమాజం చైతన్యవంతమైనదని, తప్పు చేసిన వారు ఎవరైనా సరే కాలగర్భంలో కలిసిపోక తప్పదని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో ఈ కేసులన్నీ తిరగదోడతామని, దోషులకు కచ్చితంగా శిక్ష పడేలా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు కేవలం ఆరంభం మాత్రమేనని ఆయన సంకేతాలిచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, పారదర్శకతను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. ఎఫ్ఎస్ఎల్ ప్రమాదంపై ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, అందుకే స్వతంత్ర విచారణ అవసరమని ఆయన పట్టుబట్టారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయ గమనాన్ని మారుస్తాయని, ప్రజలు నిజాయితీ వైపు నిలబడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో ఈ తరహా డర్టీ గేమ్స్ ఇకపై సాగవని, ప్రజల చైతన్యం ముందు ఏ కుట్రలు పారవని కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# మేయర్ పీఠంపై 'పరోక్ష' పోరు

**మొదటిపేజీ తరువాయి**

ముఖ్యంగా పరోక్ష ఎన్నికల ద్వారా ఈ నియామకాలు జరగనున్న తరుణంలో ప్రతి అడుగు ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ ఖరారు కావడంతో రాజకీయ సెగలు మున్సిపల్ గల్లీల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 11వ తేదీన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఆ వెంటనే 13న కౌంటింగ్ నిర్వహించి విజేతలను ప్రకటిస్తారు. అయితే అసలైన ఉత్కంఠ 16వ తేదీన ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏడు కార్పొరేషన్లకు మేయర్, డిప్యూటీ మేయర్లను, అలాగే 116 మున్సిపాలిటీలకు చైర్‌పర్సన్, డిప్యూటీ చైర్‌పర్సన్లను ఎన్నుకునేందుకు పరోక్ష పద్ధతిలో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని సీడీఎంఏతో పాటు జిల్లా కలెక్టర్లకు ఎన్నికల సంఘం కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల రోజున ఎటువంటి గందరగోళం తలెత్తకుండా మున్సిపల్ కమిషనర్ల దగ్గర నుంచి అవసరమైన అన్ని పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించింది.

పరోక్ష ఎన్నికల విధానంలో ఎక్స్‌అఫీషియో సభ్యుల ఓటు అత్యంత కీలకంగా మారనుంది. కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో పాటు సంబంధిత పరిధిలోని లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ ఎన్నికల్లో ఓటు వేసేందుకు అర్హులు. వీరిని ఎక్స్‌అఫీషియో సభ్యులుగా పరిగణిస్తారు. వీరి జాబితాను ఈ నెల 14వ తేదీలోగా ఆయా జిల్లాల కలెక్టర్లు ఫైనల్ చేయాల్సి ఉంటుంది. సంఖ్యాబలం తక్కువగా ఉన్న



చోట ఈ ఓట్లే గెలుపోటములను తలకిందులు చేసే అవకాశం ఉంది. అందుకే అధికార, ప్రతిపక్ష పార్టీలు తమకు ఉన్న ఎక్స్‌అఫీషియో ఓట్లపై లెక్కలు వేసుకుంటున్నాయి. బల ప్రదర్శనలో ఈ ఓట్లు 'గేమ్ ఛేంజర్'గా మారుతాయనడంలో సందేహం లేదు. అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొన్నప్పుడు ఫలితం ఎలా ఉంటుందనే దానిపై కూడా స్పష్టతనిచ్చారు. ఒకవేళ మేయర్ లేదా చైర్‌పర్సన్ ఎన్నికలో పోటీ పడుతున్న అభ్యర్థులకు సమానంగా ఓట్లు వస్తే, అప్పుడు లాటరీ పద్ధతిని అనుసరిస్తారు. అదృష్టం ఎవరిని వరిస్తే వారే ఆ పీఠాన్ని అధిరోహిస్తారు. ఈ నిబంధన అభ్యర్థుల్లో కొంత టెన్షన్‌ను పెంచుతోంది. ఒక్క ఓటు తేడా కూడా గెలుపును శాసించే పరిస్థితి ఉండటంతో, ప్రతి ఓటును తమ ఖాతాలో వేసుకోవడానికి పార్టీల అధిష్టానాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. రిసార్ట్ రాజకీయాలు, క్యాంపులు ఇప్పటికే మొదలైనట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఏ ఒక్క సభ్యుడు చేజారకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

పార్టీ ఫిరాయింపులకు అడ్డుకట్ట వేసేందుకు ఎన్నికల సంఘం 'విప్' అస్త్రాన్ని ప్రయోగించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తించిన పార్టీలకు మాత్రమే విప్ జారీ చేసే హక్కు కల్పించారు. ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఎక్స్‌అఫీషియో సభ్యులు ఖచ్చితంగా పార్టీ ఆదేశాల మేరకు అంటే విప్ ప్రకారమే ఓటు వేయాల్సి ఉంటుంది. ఈ ఎన్నికలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో కాకుండా, 'చేతులెత్తే' పద్ధతిలో బహిరంగంగా జరుగుతాయి. అంటే ఎవరు ఎవరికి ఓటు వేస్తున్నారో స్పష్టంగా కనిపిస్తుంది. ఇది పార్టీలకు అనుకూలించే అంశమైనా, అసంతృప్త సభ్యులకు మాత్రం సంకట స్థితిని కలిగిస్తుంది. విప్ పాటించకపోతే పార్టీ క్రమశిక్షణ చర్యలతో పాటు పదవిని కూడా కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఒకవేళ ఎవరైనా సభ్యుడు పార్టీ జారీ చేసిన విప్‌ను ఉల్లంఘిస్తే, వారి సభ్యత్వంపై వేటు పడటం ఖాయమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. విప్‌ను ధిక్కరించి ఇతర అభ్యర్థులకు ఓటు వేసినా లేదా ఓటింగ్‌కు దూరంగా ఉన్నా వారు తమ కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ పదవిని కోల్పోతారు. ఓటు వేసిన తర్వాత దానిని పరిగణనలోకి తీసుకున్నప్పటికీ, తదుపరి చర్యల్లో భాగంగా ఆ సభ్యత్వం రద్దవుతుంది. ఇది సభ్యులను పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉండేలా చేస్తుంది. పార్టీ లైన్ దాటితే రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందనే సంకేతాన్ని ఎన్నికల సంఘం బలంగా పంపింది. ప్రజాస్వామ్య ప్రక్రియలో పార్టీల ప్రాముఖ్యతను ఇది నొక్కి చెబుతోంది. ఈ మొత్తం ఎన్నికల ప్రక్రియను ఎలక్ట్రానిక్ మీడియా మరియు వీడియో గ్రాఫీల ద్వారా రికార్డు చేయాలని ఆదేశాలు ఉన్నాయి. పారదర్శకత కోసం ప్రతి చిన్న విషయాన్ని డాక్యుమెంట్ చేయనున్నారు. కలెక్టర్ల పర్యవేక్షణలో జరిగే ఈ ప్రత్యేక సమావేశాలకు భద్రతను కూడా కట్టుదిట్టం చేయనున్నారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సాధారణ ఎన్నికల కంటే ఈ పరోక్ష ఎన్నికలే పార్టీలకు పెద్ద సవాలుగా మారాయి. సొంత సభ్యులనే కాపాడుకోవడం, ప్రత్యర్థి వర్గం నుంచి మద్దతు కూడగట్టడం వంటి వ్యూహాలు అగ్రనాయకత్వం పర్యవేక్షణలో జరుగుతున్నాయి.

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

- 19వ వార్డులో గడప గడపకి ప్రచారం
- హస్తం గుర్తుపై ఓటు వేసి మహమ్మద్ ఫిరోజ్‌ను గెలిపించాలి
- చిలుక మధుసూదన్ రెడ్డి పిలుపు



**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ ఫిరోజ్ కి మద్దతుగా గడప గడపకి ప్రచారం నిర్వహించారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఓటరిపై ఉందన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే నాయకుడు మహమ్మద్ ఫిరోజ్ ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు 19వ వార్డు ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు.

# అందరికీ అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి

- కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి
- పట్నం మున్సిపల్ 10 వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి దొంతరమోని భార్గవిరాజు జోరుగా ప్రచారం
- ప్రచారంలో పాల్గొన్న గడ్డి అన్నారం ఏఎంసీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** అందరికీ అందుబాటులో ఉండి సాధకబాధకాలు వింటూ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తాను ముందుంటానని పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి దొంతరమోని భార్గవిరాజు అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని పదో వార్డు ఖానాపూర్ లో ఇంటింట ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. అధికార పార్టీకి ఓటు వేస్తే మరింత అభివృద్ధికి మాటలు వేసుకున్న వారే అవుతారని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ద్వారా అధిక నిధులు తీసుకొచ్చి పదవ వార్డును మరింత అభివృద్ధి చేయడానికి భార్గవిరాజు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# కల్వర్టు కు ఢీకొన్న కారు భార్య మృతి



**ఆర్మూర్ ,విశాలభారతి:** అజాగ్రత్తగా అతివేగంగా నడిపి కల్వర్టు కు ఢీకొట్టడంతో శనివారం రాత్రి నందిపేట్ మండలం సిహెచ్ కొండూర్ గ్రామానికి చెందిన భార్యా భర్తలు శ్యామ శ్రీనివాస్ గౌడ్ అతని భార్య మాధవి ఇద్దరు కలిసి తన కారులో TS 16fc0302 సిహెచ్ కొండూరు గ్రామం నుండి ఆర్మూర్ కు వెళ్తుండగా ఆర్మూర్ శివారు లోని సుభాష్ నగర్ కాలనీ దాటిన తర్వాత అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ఎడమవైపు నుండి కుడి వైపున ఉన్న బ్రిడ్జి కల్వర్టు కు ఢీకొట్టడంతో ముందు కూర్చున్న శ్యామ మాధవి అక్కడికక్కడే మృతి చెందిందని పోలీసులు తెలిపారు. శ్రీనివాస్ గౌడ్ కు స్వల్ప గాయాలైనవి , కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మాధవి మృతి చెందడంతో కొండూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఎన్టిపిసి రామగుండంలో ఆరోగ్య మేళా




**విశాలభారతి, ఎన్టిపిసి:** ఎన్టిపిసి రామగుండం ఫిబ్రవరి 8, 2026న ఎకో పార్క్ రోడ్‌లో వెల్నెస్ మేళా ఆరోగ్య మేళా నిర్వహించారు. ఆరోగ్యం, ఫిట్‌నెస్ మరియు కుటుంబ శ్రేయస్సును ప్రోత్సహించే లక్ష్యంతో ప్రతిపాదిత ఆరోగ్య మార్గం అని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్ మరియు టి చందన్ కుమార్ సమంత మరియు అధ్యక్షుడు డి యం ఎస్ రాఖీ సమంత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర ఆరోగ్యానికి అంకితమైన ఉదయానికి అర్థవంతమైన ప్రారంభాన్ని సూచిస్తుంది అని ఆదివారం ఉదయం 6:30 గంటలకు ప్రారంభమైన ఈ మేళాలో ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా మరియు జుంబా సెషన్‌లు, ఫిట్‌నెస్ గేమ్‌లు, వెల్‌నెస్ స్టాల్స్, వీధి నాటకం, సంగీత ప్రదర్శనలు, పిల్లల కోసం పోస్టర్ ప్రదర్శన మరియు రిఫ్రెష్ చేసే ఆరోగ్యకరమైన డైట్ కౌంటర్లు, ఆకర్షణీయమైన రీతిలో ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహనను పెంపొందించడం వంటివి ఉన్నాయి. ఆరోగ్యకరమైన శరీరం, సంతోషకరమైన మనస్సు మరియు బలమైన సమాజాన్ని నిర్మించడం పట్ల ఎన్ టి పి సి రామగుండం యొక్క నిబద్ధతను ఈ చొరవ ప్రతిబింబిస్తుంది, సామూహిక శ్రేయస్సు మరియు ఐక్యత యొక్క స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది అని తెలియజేశారు.

# నయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**400 మందికి పరీక్షలు, ఉచితంగా మందు ల పంపిణీ**

**కూకట్ పల్లి, విశాలభారతి:** కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుక్కల వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, బిగ్ టీవీ సహకారంతో మహేశ్వర మెడికల్ కాలేజీ & హాస్పిటల్స్ వైద్యుల సౌజన్యంతో ఫతేనగర్ గణేష్ టెంపుల్ వద్ద నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఫతేనగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ శిబిరం గొప్ప ఉపశమనాన్ని కలిగించింది. ప్రధానంగా షుగర్, బీపీ, ఈసీజీ , టూడి ఎకో, గుండె సంబంధిత పరీక్షలతో పాటు జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, కంటి పరీక్షలు, కార్డియాలజీ, దంత వైద్య సేవలు, ఈఎన్టీ కన్సల్టేషన్ (చెవి, ముక్కు, గొంతు) నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్, ఫతేనగర్ డివిజన్ ప్రెసిడెంట్ కుక్కల రమేష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, కొప్పిశెట్టి దినేష్ కుమార్ తోకలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ఫతేనగర్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలన సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరం ద్వారా ఆరోగ్యం పై అవగాహనకు వేదికగా నిలిచిందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని వైద్యుల సలహాలు పొందాలని ఆయన పేర్కొన్నారు. శిబిరంలో మొత్తం 346 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి అలాగే మెరుగైన ఆరోగ్యం కోసం క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర మెడికల్ కాలేజీ & హాస్పిటల్స్ వైద్యుల డా. చందన్, శ్వేత, కావ్య వారి సిబ్బందితో హాజరై ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు హమీద్ భాయ్, సర్పంచ్ అనిల్, క్యాసరాజు, వరాల స్వామి, వెల్డింగ్ నర్సింగ్ ఇతరులు పాల్గొన్నారు.



# భారత్‌మలేసియా అనుబంధం చాలా స్పెషల్

**మొదటిపేజీ తరువాయి**



ప్రపంచవ్యాప్తంగా భారత సంతతి ప్రజలు అత్యధికంగా నివసిస్తున్న దేశాల్లో రెండో స్థానంలో ఉన్న మలేషియా, భారత్‌కు ఒక సహజ మిత్రదేశం. సముద్ర మార్గాల పరంగా మనం ఇరుగుపొరుగు దేశాలమే కాదు, నాగరికత పరంగానూ విడదీయలేని అనుబంధం కలిగి ఉన్నామని మోదీ గుర్తు చేశారు. మన ఉమ్మడి వారసత్వం, ప్రజాస్వామ్య విలువలు ఇరు దేశాల మధ్య బలమైన వంతెనను నిర్మించాయని, ఈ బంధం కాలానుగుణంగా మరింత గట్టిపడుతోందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇది రెండు దేశాల మధ్య ఉన్న భావోద్వేగ సంబంధాన్ని ప్రతిబింబిస్తోంది. ఆధునిక యుగంలో ఆర్థిక వ్యవస్థను నడిపించే ఇంధనం, మౌలిక సదుపాయాలు, తయారీ రంగాల్లో సహకారం మరింత పెరిగిందని ప్రధాని వివరించారు. ముఖ్యంగా డిజిటల్ ఎకానమీ, బయోటెక్నాలజీ, ఐటీ రంగాల్లో పరస్పర పెట్టుబడుల ప్రవాహం పెరగడం వల్ల రెండు దేశాల యువతకు కొత్త అవకాశాలు లభిస్తున్నాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకుంటూ అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఇరు దేశాలు నిర్ణయించడం శుభపరిణామం. ఇది కేవలం ప్రభుత్వాల మధ్య ఒప్పందం కాదు, రెండు దేశాల పారిశ్రామికవేత్తలు, స్టార్టప్‌ల మధ్య కుదురుతున్న గట్టి బంధం. రాబోయే కాలంలో ఈ పెట్టుబడులు ఇరు దేశాల జీడీపీ వృద్ధిలో కీలక పాత్ర పోషించనున్నాయని స్పష్టమవుతోంది.

పర్యాటక రంగం విషయంలోనూ భారత్, మలేషియాల మధ్య సంబంధాలు నవశకాన్ని తలపిస్తున్నాయి. ప్రజల మధ్య రాకపోకలు పెరగడం వల్ల సాంస్కృతిక మార్పిడి సులభతరమైందని మోదీ పేర్కొన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందడం వల్ల రెండు దేశాల్లోనూ ఉపాధి అవకాశాలు మెరుగుపడటమే కాకుండా, విదేశీ మారక ద్రవ్యం కూడా లభిస్తోంది. ఒకరి సంస్కృతిని మరొకరు గౌరవించుకుంటూ, పర్యాటక స్థలాలను సందర్శించడం వల్ల పరస్పర అవగాహన పెరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మునుపెన్నడూ లేని వేగంతో ముందుకు తీసుకెళ్లాలని ఇద్దరు ప్రధానులు ఒక దృఢ సంకల్పానికి రావడం విశేషం. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని రక్షణ రంగం, సెమీకండక్టర్ల తయారీ విభాగాల్లో సహకారాన్ని పెంచుకోవాలని నిర్ణయించడం ఈ పర్యటనలో హైలైట్‌గా నిలిచింది. గ్లోబల్ సప్లై చైన్‌లో సెమీకండక్టర్ల ప్రాధాన్యత పెరిగిన తరుణంలో, భారత్ తనదైన ముద్ర వేయాలని చూస్తోంది. ఇందులో మలేషియా భాగస్వామ్యం తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చని మోదీ భావిస్తున్నారు. అలాగే రక్షణ రంగంలో ఉమ్మడి కసరత్తులు, టెక్నాలజీ షేరింగ్ ద్వారా సముద్ర భద్రతను పటిష్టం చేయాలని నిర్ణయించారు. 'సంపన్న మలేషియా వికసిత భారత్' అనే నినాదంతో రెండు దేశాలు ఒకే లక్ష్యం వైపు ప్రయాణించాల్సిన అవసరం ఉందని ఆయన ఉద్ఘాటించారు.

తమిళ భాషపై ఉన్న ఉమ్మడి ప్రేమ భారత్, మలేషియాలను మానసికంగా కలుపుతోందని ప్రధాని మోదీ భావోద్వేగంతో ప్రసంగించారు. మలేషియాలో విద్య, మీడియా, సాంస్కృతిక జీవనంలో తమిళం ఒక భాగంగా మారిందని, ఇది మన దేశానికి గర్వకారణమని కొనియాడారు. తాజాగా కుదిరిన ఆడియోవిజువల్ ఒప్పందం ద్వారా తమిళ సినిమాలు, సంగీతం మలేషియా ప్రజలకు మరింత చేరువవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కళలు, సినిమా రంగం ద్వారా ప్రజల హృదయాలను కలపడం సులభమని, ఈ ఒప్పందం ఆ దిశగా ఒక పెద్ద ముందడుగు అని ఆయన అభివర్ణించారు. ఇది భాషాభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సైతం ప్రధాని మోదీ పర్యటనపై అమితమైన హర్షం వ్యక్తం చేశారు. భారత్ తమకు అత్యంత సన్నిహిత మిత్రదేశమని, మోదీ రాక తమకు వ్యక్తిగతంగా ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఇరువురు నేతలు ఏకాంతంగా చర్చించుకున్న సున్నితమైన ద్వైపాక్షిక అంశాలు రెండు దేశాల వ్యూహాత్మక ప్రయోజనాలను కాపాడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. భారత్‌తో అన్ని రంగాల్లో కలిసి పనిచేసేందుకు మలేషియా సిద్ధంగా ఉందని, కొత్త అవకాశాల కోసం తాము ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని అన్వర్ ఇబ్రహీం ప్రకటించడం గమనార్హం. ఇది మలేషియా విదేశాంగ విధానంలో భారత్‌కు ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తోంది. మొత్తానికి ప్రధాని మోదీ మలేషియా పర్యటన కేవలం దౌత్యపరమైన భేటీ మాత్రమే కాదు, అది ఒక పటిష్టమైన భద్రతా, ఆర్థిక కూటమికి పునాది. ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం చేస్తూనే, ఆర్థికంగా ఎదిగేందుకు మిత్రదేశాల తోడ్పాటును తీసుకోవడంలో మోదీ సక్సెస్ అయ్యారని చెప్పొచ్చు. భారత్‌మలేషియా దేశాల మధ్య కుదిరిన ఈ ఒప్పందాలు ఆసియా ప్రాంతంలో చైనా ప్రాబల్యాన్ని సమతుల్యం చేయడానికి కూడా దోహదపడతాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మున్సిపాలిటీపై నాది కన్నతల్లి ప్రేమ

- 14వ వార్డులో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే
- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
- అరాచక పాలనకు కాదు అభివృద్ధికి ఓటెయ్యండి
- చింతల విజయలక్ష్మి దామోదర్ రెడ్డి



**చౌటుప్పల్, విశాలభారతి:**

మున్సిపాలిటీలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన గత రెండు సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి శూన్యమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 14, 1, 2, 13, 12, 9, 10, 19, 16, 20వ వార్డులలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,సిపిఎం జిల్లా కార్యదర్శి జాంగిర్ తదితర నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థులతో పాటు బీఆర్ఎస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థులను భారీ మెజార్టీతో కౌన్సిలర్ లు గా గెలిపించి చౌటుప్పల్ మున్సిపాలిటీ పై బీఆర్ఎస్ మిత్రపక్షల జెండాను ఎగురవేయాలని ఆయన కోరారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే చౌటుప్పల్ ను మున్సిపాలిటీ కేంద్రంగా, ఆర్డీవో డివిజన్‌గా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. అలాగే 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, సీసీ రోడ్లు, మిషన్ భగీరథ తాగునీటి సరఫరా,అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి కీలక అభివృద్ధి పనులన్నీ టీఆర్ఎస్ హయాంలోనే చేయడం జరిగిందన్నారు.తదనంతరం 14వ వార్డు చింతల విజయలక్ష్మి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ,అరాచక పాలనకు కాదు అభివృద్ధికి ఓటెయ్యండి,14వ వార్డు మొత్తం ఒక సమస్యల వలయంగా మారింది.నన్ను రాజకీయం ఎదుర్కోలేక నాపై అపనిందలు వేసి రాజకీయంగా దెబ్బ కొట్టాలని కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తున్నారు.వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో నేను చేసి చూపిస్తా,కావున 14వ వార్డు ఓటర్ మహాశయులు మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా తెలిపారు.

# ఘనంగా జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం



**భద్రాచలం, విశాలభారతి:**

భద్రాచలం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కమిటీ చైర్పర్సన్ తోట మల్ల రమ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల వార్షిక నివేదికను ప్రవేశపెట్టారు. 60 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ విద్యాసంస్థ ఎందరో ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు హాజరై మాట్లాడారు. దాతల సహకారంతో పాఠశాల మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయని, జిల్లాలో ఈ పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. గత ఏడాది పదో తరగతిలో మంచి ఉత్తీర్ణత శాతం సాధించడం తో పాటు ఎన్ఎంఎంఎస్లో ఆరుగురు విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాల ఘనతను తెలియజేస్తుందని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. గత ఏడాది పదో తరగతిలో 569 మార్కులు సాధించిన వై.హాసినికి ప్రసాద్ రాజు రూ.10,116 నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ స్థానం సాధించిన జ్ఞాన వికాసినికి రూ.5,016 ప్రోత్సాహక బహుమతి అందించారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ నందు ఎంపిక కాబడిన విద్యార్థిని ప్రనితికి అభినందనలు తెలియజేసిన ఎంఈఓ టి.రమ, అలాగే అన్ని తరగతుల్లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు మెమెంటోలు, రూ.35 వేల నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎస్ఐ స్వప్న, రామకృష్ణ. లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు కమలా రాజశేఖర్, రోటరీ క్లబ్ అధ్యక్షురాలు వరలక్ష్మి, వాసవి క్లబ్ అధ్యక్షులు చారుగుల్ల శ్రీనివాసరావు, భద్రాచలం మహిళా సమితి వైస్ ప్రెసిడెంట్ కిరణ్ సింగ్, ఐటీసీ, పీఎస్పీడీ, సారపాక ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# సమ్మె పోస్టల్ ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**హైదరాబాద్, విశాలభారతి:**

BJP కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఫిబ్రవరి 12న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మె , ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్, ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించిన గౌరవ ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి గారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేసే 4 లేబర్ కోడ్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయాలని, బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన మేము మద్దతు ఇస్తున్నామని MLA గారు తెలియజేశారు. సంక్షేమం కోసం నేను నా నియోజకవర్గ పరిధిలో కార్మికుల కోసం వారి పిల్లల కోసం, ఇప్పటికే అనేక సంక్షేమ ఫలాలు అందించిన, ఇక మీదట కూడా ప్రభుత్వం పక్షాన రావాల్సిన కార్మికుల బెనిఫిట్స్ కోసం కృషి చేస్తానని వారు తెలియజేశారు. సమ్మె సంపూర్ణంగా జరిగేటట్టు అన్ని రంగాల కార్మికులు సమ్మెలో భాగస్వామ్యం కావాలని లక్ష్మారెడ్డి గారు పిలుపునివ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో BRTU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,TATU ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, శ్రీ వేముల మారయ్య గారు, కాప్రా డివిజన్ ఆటో యూనియన్ అధ్యక్షులు రామాంజనేయులు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ , N మధు గౌడ్ గారు, పరిధిల నాగేష్, చాడ మల్లేష్ A ప్రశాంత్ MD నజీర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ప్రాణాలతో చెలగాటం!

- నివాస ప్రాంతంలో రైస్ మిల్ ... తక్షణమే తొలగించాలి
- లేదంటే ఉగ్ర ఉద్యమం తప్పదు... కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హెచ్చరిక



**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శివాజీ కాలనీలో అక్రమంగా కొనసాగుతున్న రైస్ మిల్ స్థానిక ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారిందని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్ నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళి, శబ్ద కాలుష్యం, వ్యర్థాల వల్ల కాలనీ మొత్తం విష వాయువులతో నిండిపోయిందని, ప్రజలు నిత్యం అనారోగ్యాలతో అల్లాడుతున్నారని అన్నారు. ఈ సమస్యపై ఆదివారం శివాజీ కాలనీతో పాటు పరిసర కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ రైస్ మిల్ వద్దకు చేరుకుని పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి యాజమాన్యంపై తీవ్ర నిరసన చేపట్టారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు శ్వాసకోశ సమస్యలు, అలర్జీలు, ఆస్తమా వంటి వ్యాధులతో బాధపడుతున్నా యాజమాన్యం మాత్రం లాభాలకే పరిమితమై ప్రజల ప్రాణాలను పణంగా పెడుతోందని మండిపడ్డారు. పూర్తిగా నివాస ప్రాంతంలో ఈ తరహా పరిశ్రమను కొనసాగించడం చట్ట విరుద్ధమని, అయినా సంబంధిత శాఖలు కళ్ళు మూసుకుని చూస్తున్నాయా? అని ప్రశ్నించారు. గత కొన్ని సంవత్సరాలుగా రైస్ మిల్‌ను తరలించాలంటూ పలుమార్లు హెచ్చరించినా, యాజమాన్యం ప్రతి సారి 10-15 రోజుల గడువు పేరుతో కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తోందన్నారు.సంబంధిత అధికారులకు లిఖితపూర్వక వినతులు ఇచ్చినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ప్రజల ఆరోగ్యం కంటే అధికారుల మౌనమే ఎక్కువా? అని ఘాటుగా నిలదీశారు.ఇకపై మాటలకే పరిమితం కాదని, వెంటనే రైస్ మిల్‌ను తొలగించకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు, రోడ్డెక్కే ఉద్యమాలు చేపట్టి అధికారులను కదిలిస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే చట్టపరమైన పోరాటానికి కూడా సిద్ధమని హెచ్చరించారు.ప్రజల ఆరోగ్యం, భద్రతే తమకు ప్రథమ లక్ష్యమని, రైస్ మిల్ పూర్తిగా తరలించే వరకు పోరాటం ఆగదని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మిథిలా నగర్ అధ్యక్షులు గంటా శ్రీధర్ రెడ్డి, బృందావన్ హోమ్స్ అధ్యక్షులు సత్తు నాగయ్య, శివాజీ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్, బ్లోసమ్ సిటీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, లక్ష్మీగణపతి కాలనీ అధ్యక్షులు కృష్ణ రెడ్డి, దుర్గానగర్ అధ్యక్షులు బీరప్ప, లక్ష్మీ ప్రియా కాలనీ అధ్యక్షులు మధు, పి & టీ కాలనీ అధ్యక్షులు పూర్ణయ్య, బీజేపీ నాయకులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలవుతున్న పసి ప్రాణాలు!

- హాస్పిటల్ ఆనుకొని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణ పనులు
- దుమ్ముతో ప్రమాదంలో పడుతున్న చిన్నారుల ఆరోగ్యం
- బాధ్యతలను విస్మరించిన కాంట్రాక్టర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని తీవ్ర ఆరోపణలు
- జోక్యం చేసుకోకపోతే మున్సిపల్ ఓటే ప్రశ్నార్థకం



**సత్తుపల్లి, విశాలభారతి:** సత్తుపల్లి ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనుల కారణంగా, పక్కనే ఉన్న గాంధీ నగర్ రోడ్ నెంబర్-12లో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిర్మాణ పనుల సమయంలో తగిన భద్రతా చర్యలు, దుమ్ము నియంత్రణ చర్యలు చేపట్టకపోవడంతో ఎగసే దుమ్ము వల్ల పసి పిల్లలు ప్రాణాపాయ స్థితిలో ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ ప్రాంతం నుంచి వస్తున్న దుమ్ము కారణంగా చిన్నారులకు తీవ్రమైన దగ్గు, జలుబు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు ఎక్కువవుతున్నాయని తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రతిరోజూ ఎవరో ఒక చిన్నారి అనారోగ్యానికి గురవుతుండటంతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ వైద్య ఖర్చుల భారంతో ఆర్థికంగా కూడా నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై నిర్మాణ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, పట్టాలు కట్టడం, నీటి చల్లింపు వంటి కనీస జాగ్రత్తలు కూడా తీసుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లోనే ఈ విధమైన అజాగ్రత్తలు కొనసాగడం మరింత ప్రమాదకరమని వారు పేర్కొన్నారు. ఈ అంశాన్ని సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్ట రాగమయి దృష్టికి కూడా తీసుకెళ్లామని కాలనీ వాసులు తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని చెప్పారు. ఈ నేపథ్యంలో స్థానికులు స్పందిస్తూ "మున్సిపల్ ఓటు కావాలంటే సమస్యను తక్షణమే పరిష్కరించాలి. పసి పిల్లల ఆరోగ్యంతో రాజీ పడే ప్రసక్తే లేదు" అని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని నిర్మాణ పనులపై కఠిన పర్యవేక్షణ చేపట్టి, దుమ్ము నియంత్రణ చర్యలను తప్పనిసరిగా అమలు చేసి, సత్తుపల్లి ప్రభుత్వ హాస్పిటల్ పరిసరాల్లో నివసిస్తున్న పసి పిల్లలను ఆరోగ్య ప్రమాదాల నుంచి కాపాడాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.





# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- తాండూరు నర్సింగ్ కాలేజీ ఎత్తుకుపోయిన దొంగ రేవంత్ రెడ్డి
- అభివృద్ధి మాట మరిచి బూతుల రాజకీయాలు
- తాండూర్ రోడ్ షో లో రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్




**తాండూర్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇంత చెత్తగా బాధ్యతారహితంగా వ్యవహరించిన ముఖ్యమంత్రి ఎవరూ లేరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. తాండూరు పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడారు. ఏ ముఖ్యమంత్రి అయినా పర్యటనలకు వెళ్లినప్పుడు అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడటం ప్రజలకు భరోసా కల్పించే నాలుగు మంచి మాటలు చెప్పడం సంప్రదాయమని కేటీఆర్ అన్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ప్రజా వేదికలను బూతులు మాట్లాడే వేదికలుగా మార్చారని మండిపడ్డారు. చరిత్రలో బూతులు మాట్లాడే ఏకైక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మిగిలిపోతారని ఎద్దేవా చేశారు. గత రెండు సంవత్సరాలుగా రేవంత్ రెడ్డి పని అంతా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించడం తప్ప మరేమీ లేదని కేటీఆర్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా, ప్రతిరోజూ వందల కోట్ల రూపాయలు ఎలా సంపాదించాలనే ఆలోచనలతోనే రేవంత్ రెడ్డి కాలం గడుపుతున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పకపోతే, మరో మూడు సంవత్సరాల పాటు ప్రజలకు అందుబాటులోకి రారని కేటీఆర్ హెచ్చరించారు. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తాండూరు నర్సింగ్ కాలేజీని ఎత్తుకుపోయిన దొంగగా రేవంత్ రెడ్డి వ్యవహరించారని కేటీఆర్ ఆరోపిస్తూ తాండూరు ప్రజలు ఈ ఎన్నికల్లో నిజం ఎవరిదో తేల్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, బీఆర్ఎస్ తాండూర్ మున్సిపల్ అభ్యర్థి పట్లోళ్ళ నర్సింలు, శ్రీశైల్ రెడ్డి, రాజు గౌడ్, డాక్టర్ సంపత్ మరియు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జ అజయ్ చౌదరి ఘన స్వాగతం

- స్వాగతం పలికిన గోగినేని కృష్ణతేజ



**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలో గోగినేని కృష్ణ తేజ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జ అజయ్ ఘనంగా స్వాగతం పలికినారు.ఈ సందర్భంగా వారికి గజ మాలతో సన్మానం చేసి శాలువా కప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమ్మ సంగం అధ్యక్షులు రావి చంద్రశేఖర్రావు,కార్యవర్గ సభ్యులు మరియు సంఘ సభ్యులు మరియు చౌటుప్పల్ టీడీపీ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య, నల్ల పార్వతలు యాదవ్, గోగినేని నాగేశ్వరావు, సుంకరి జంగయ్య గౌడ్ ,నల్లమల పూర్ణచ్చందరావు, మంకేన రామారావు,దాసరి మురళి,యిన్నమూరి శ్రీధర్, నల్ల బాలు యాదవ్,ఆవుల రాజు యాదవ్ తరిదరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి

- ఉమ్మెడ మాజీ ఎంపీటీసీ దూడ వెంకటేష్



**ఆర్మూర్ ,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆర్మూర్ పట్టణంలోని ఏడో వార్డులో బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పుష్పలత రాము లకు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఏడవ వార్డు ఇంచార్జ్ ఉమ్మెడ మాజీ ఎంపీటీసీ దూడ వెంకటేష్ ఓటర్లను కోరారు. ఆదివారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలిస్తే అభివృద్ధి పనులు చేసుకోవచ్చని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కావున వార్డు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్క భోజెందర్, ఉప సర్పంచ్ బి .ఆనంద్ కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సహారా ఎస్టేట్‌లో ఉచిత వైద్య, రక్తదాన శిబిరం

- లాభాపేక్ష లేకుండా ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సహారా హాస్పిటల్స్ సేవలు



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** సహారా హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో సహారా ఎస్టేట్ పరిధిలో ఉచిత వైద్య,రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి , జక్కిడి సత్య తేజ రెడ్డి పాల్గొని శిబిరాన్ని సందర్శించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజ ఆరోగ్యం పట్ల అపారమైన బాధ్యతతో లాభాపేక్ష లేకుండా ప్రజల కోసం ఉచిత వైద్య మరియు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా నిరంతరం సేవలందిస్తున్న సహారా హాస్పిటల్ యాజమాన్యానికి వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సహారా హాస్పిటల్ ఎండీ డాక్టర్ నరేష్ , సహారా ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు జానీ మియా , శ్రీకాంత్ , అనిత , వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు పృథ్వీరాజ్ , శ్యామల్ రెడ్డి , రాజశేఖర్ రెడ్డి , రఘుపతి , గంట శ్రవణ్ , జానీ , శ్రీశైలం ప్రజాప్రతి , వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా నదిలో రివర్ క్రాసింగ్.. ఆర్టీసీ ఉద్యోగికి ఆరవ స్థానం



**రాజేంద్రనగర్, విశాలభారతి:** ఆక్వా డెవిల్స్ విజయవాడ ఆధ్వర్యంలో ఆదివారం కృష్ణా నదిలో నిర్వహించిన రివర్ క్రాసింగ్ ఈత పోటీల్లో ఆర్టీసీ ఉద్యోగి, అత్తాపూర్ నివాసి కొంగల శ్రీనివాస్ ప్రతిభ కనబరిచారు. దాదాపు రెండు కిలోమీటర్ల దూరాన్ని కేవలం 38 నిమిషాల్లో ఈదుతూ తీరానికి చేరి ఆరవ స్థానంలో నిలిచారు. వరుసగా నాలుగో సంవత్సరం కూడా ఈ పోటీల్లో పాల్గొని తన ప్రతిభను చాటినందుకు విజయవాడ ఆక్వా డెవిల్స్ ప్రతినిధులు ఆయనను అభినందించారు. ఈ విజయానికి ఆర్టీసీ ఉన్నతాధికారుల ప్రోత్సాహమే ప్రధాన కారణమని కొంగల శ్రీనివాస్ తెలిపారు.

## ముదిరాజ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**సికింద్రాబాద్, విశాలభారతి:** సికింద్రాబాద్ నియోజకవర్గ ముదిరాజ్ సంక్షేమ సంఘం చైర్మన్ సంజీవ్ ముదిరాజ్, అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి సతీష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ క్యాలెండర్ ఆవిష్కరణ సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేకల సారంగపాణి , సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ... ముదిరాజుల ఐక్యమత్యంగా ఉండి వారి హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని ముదిరాజుల సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. రాబోవు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో. ముదిరాజ్ అభ్యర్థులను గెలుపు కోసం ఇప్పటి నుండే పనిచేయాలని పిలుపునిచ్చారు. పేద ముదిరాజ్ కుటుంబ సభ్యులకు సంక్షేమ సంఘం అన్ని విధాలుగా ఆదుకుంటుందని అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు యాదగిరి, సతీష్ రాజు తెలిపారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికి ముదిరాజ్ క్యాలెండర్లను ముదిరాజు సంక్షేమ సంఘం నాయకులు ద్వారా పంపించడం జరిగింది. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో గణేష్ ముదిరాజ్ , మేకల కీర్తి హర్షకిరణ్,చందర్ ముదిరాజ్ , నాగేష్ ముదిరాజ్ , సుక్క గణేష్ ముదిరాజ్ ,, కనకయ్య ముదిరాజ్ , సుదర్శన్ ముదిరాజ్ ,. హనుమంతు ముదిరాజ్ , మురళి ముదిరాజ్ , చిరంజీవి రాజ ముదిరాజ్ , మధు ముదిరాజ్ , తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

- గ్రామ అభివృద్ధి కొరకు యువత ఆలోచించాలి
- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య



**మణుగూరు, విశాలభారతి :** క్రీడలు యువకులలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, గ్రామ అభివృద్ధి కొరకు యువత ఆలోచించాలని మణుగూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య యువతకు పిలుపునిచ్చారు ఆదివారం మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీలో మాజీ సర్పంచ్, ఎంపీటీసీ అమరజీవి కుంజా కృష్ణకుమారి ద్వితీయ వర్ధంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ కుంజా శ్రావణ్ కుమార్ రాజా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్మారక క్రికెట్ టోర్నమెంట్ రెండో రోజు క్రికెట్ మ్యాచ్ ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేయాలి అన్నారు రూరల్ డెవలప్మెంట్ క్రింద వచ్చే నిధులతో యువత సహాయంతో గ్రామ అభివృద్ధి లో చేయూత అందించాలన్నారు ఒకే ఒరవడిలో కాకుండా మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అధ్యయనం చేస్తూ అభ్యుదయ భావాలతో నేటి యువతీ యువకులు ముందుకు సాగాలన్నారు ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల లెక్చరర్ బూర్గుల సతీష్, కుంజ రాజు, కుంజ వరదయ్య, టోర్నమెంట్ ఆర్గనైజర్ బేతమల్ల సుందర్, ముల్క వేణు, రెంటాల నరసయ్య, కుంజా నరసింహారావు, గార బుచ్చి రాములు ,గార విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో భాజపా జెండా ఎగరడం ఖాయం



- ఎన్. రామచందర్ రావు

**కోదాడ, విశాలాభారతి:** కోదాడ తెలంగాణను దోచుకుంటున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఈ మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి అని బిజెపి నేత ఎన్. రామచందర్ రావు అన్నారు. కోదాడ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన, రంగా థియేటర్ చౌరస్తా వద్ద కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అక్రమాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మత రాజకీయాలకు పాల్పడుతోందని, మరోవైపు బీఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, గతంలో పాలించిన బీఆర్ఎస్ రెండు కూడా అవినీతి పార్టీ లేనాని ఆయన విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అంతటా అభివృద్ధి పరుగులు తీస్తోందని, కానీ రాష్ట్ర పాలకులు కేంద్ర నిధులను దారి మళ్లిస్తున్నారని ఆరోపించారు. కోదాడను అమృత్ పథకం కింద అభివృద్ధి చేసి, ప్రతి ఇంటికీ మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సొమ్మును దోచుకుంటున్న పాలకులకు బుద్ధి చెప్పే సమయం వచ్చింది. యువత మార్పు కోరుకుంటున్నారని, తెలంగాణ ప్రజలను వంచిస్తున్న పార్టీలకు మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి అని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కుటుంబ పాలన, అవినీతి రాజ్యమేలుతోందని కాంగ్రెస్ అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కోదాడ అభివృద్ధి కేవలం ఎన్నికల హామీలకే పరిమితమైంది. మురుగునీటి సమస్యలు, అధ్వాన్నపు రోడ్లతో ప్రజలు నరకం చూస్తున్నారు. ఈ దుస్థితి మారాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి అని వ్యాఖ్యానించారు. కమలం గుర్తుకు ఓటు వేసి భాజపా అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సంకినేని వెంకటేశ్వరరావు, శానంపూడి సైదిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, జుట్టుకొండా సత్యనారాయణ,కొప్పుల నరసింహారెడ్డి, మురళీధర్ రెడ్డి, వంగవీటి శ్రీనివాస్,బండారు కవిత రెడ్డి, అంజి యాదవ్, బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల వెంకటరామయ్య,నూనె సులోచన, యదా రమేష్, యశ్వంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక ఉద్యమాన్ని దెబ్బతీయడానికే లేబర్ కోడ్స్




**రాజేంద్రనగర్, విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్ సర్కిల్ హసన్‌నగర్ పరిధిలో గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మిక ఉద్యమాన్ని నిర్వీర్యం చేయడానికే రూపొందించబడ్డాయని విమర్శించారు.

ఫిబ్రవరి 12న జరగనున్న సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. పెట్టుబడిదారుల లాభాలను కాపాడేందుకు కార్మికులపై దాడులు పెరుగుతున్నాయని, ఆ క్రమంలోనే మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్‌ను తీసుకువచ్చిందన్నారు. సేవారంగ ఎగుమతులు తగ్గడం వల్ల ఐటీ రంగంలో ఉద్యోగాల కోత జరుగుతోందని, ఈ సంక్షోభ భారం మొత్తం కార్మికులపై మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలో కార్మికులు సుమారు 150 ఏళ్లుగా సంఘటిత పోరాటాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకున్నారని, స్వాతంత్ర్యం తరువాత అమలులోకి వచ్చిన ఫ్యాక్టరీ చట్టం సహా అన్ని కార్మిక చట్టాలు ఉద్యమ ఫలితాలేనని స్పష్టం చేశారు. ఇవన్నీ ప్రభుత్వాల బిక్ష కాదని అన్నారు.

ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, లేబర్ కోడ్స్ ద్వారా కార్మికులను కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలని, అప్పటివరకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న అరంఘర్ చౌరస్తాలో జరిగే భారీ నిరసనలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మహ్మద్ షఫీ, వెంకటేష్, శేఖర్, విజయ్ కుమార్, సిహెచ్ రవి, ఎన్ కృష్ణ, నరసింహ, బుచ్చయ్య, పద్మమ్మ, సత్యమ్మ, శకుంతల, సుశీల, అనిత, రాములమ్మ, రేణుక, యాదమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న స్థానికేతరులను పంపించేయాలి



- కమిషనర్ కు వినతి పత్రం
- కడారి కల్పన ఐలయ్య యాదవ్ బిజెపి పట్టణ అధ్యక్షులు

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణంలోని రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగా మున్సిపాలిటీలోని చౌటుప్పల్ లక్కారం, తాళ్లసింగారం,లింగోజిగూడెం ,తంగేడి పల్లి గ్రామాలలో పలు పార్టీల ప్రచారంలో భాగంగా వివిధ గ్రామాల నుండి విచ్చేసిన నాయకులను కార్యకర్తలను ఎన్నికల ప్రచార సమయం ముగిసిన వెంటనే తిరిగి వారిని సొంత గ్రామాలకు పంపించేలా చర్యలు చేపట్టాలని చౌటుప్పల్ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డికి వినతి పత్రం అందజేశారు.చౌటుప్పల్ మున్సిపాలిటీలో చౌటుప్పల్ తో పాటు తాళ్లసింగారం తంగడపల్లి లింగోజిగూడెం లక్కారం గ్రామాలు ఉన్నాయి.వీటి పరిధిలో మొత్తం 20 వార్డులు ఉండగా ఎన్నికలలో భాగంగా వార్డులకు స్థానికేతరులు వచ్చి ఉన్నారు. ఎన్నికల నిబంధన ప్రకారం స్థానికంగా ఓటు హక్కు లేని స్థానిక ఇతరులు వార్డులలో ఉండ కూడదు. కావున సోమవారం రోజున సాయంత్రం ఎన్నికల ప్రచార గడువు ముగిసేలోపు స్థానికేతులను ఇక్కడ నుండి పంపించే విధంగా చర్యలు చేపట్టగలరని లేని పక్షంలో స్థానికేతరులు వాటిలలో తిష్ట వేసి ఓటర్లను బరలో ప్రలోభాలకు గురి చేసే అవకాశాలు ఉన్నాయని ఓటు హక్కు లేని వారిని మరియు స్థానికేతలను గుర్తించి వార్డుల నుండి పారిసంత ప్రాంతాలకు వెళ్ళే విధంగా చర్యలు చేపట్టగలరు. అదేవిధంగా ఓటు హక్కు లేని వ్యక్తులు పోలింగ్ ఏజెంట్లుగా జరిగే వార్డుల పోలింగ్ స్టేషన్ల పరిధిలో ప్రవేశించకుండా తీసుకోవాలని ఆంక్షలు విధించాల్సిందిగా వారు తెలిపారు.

## జ్యోతి ఈవెంట్స్ సాంస్కృతిక కార్యక్రమం



**మణుగూరు, విశాలభారతి :** మండలంలోని శివారు గుట్ట మల్లారం గ్రామం హనుమాన్ గార్డెన్స్‌లో జ్యోతి ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అనేక మంది ఔత్సాహిక కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రేక్షకులను అలరించారు. సాధారణంగా హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో మాత్రమే కనిపించే ఈ తరహా సాంస్కృతిక కార్యక్రమాలను మణుగూరు పట్టణంలో నిర్వహించడం విశేషమని స్థానికులు ప్రశంసించారు. ముఖ్యంగా మన ఊరి బిడ్డ, పూజారి జ్యోతి ముందుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్టణానికి గర్వకారణంగా మారిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.కళాకారులకు వేదిక కల్పించడమే లక్ష్యంగా జ్యోతి ఈవెంట్స్ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని నిర్వాహకులు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా మణుగూరులో సాంస్కృతిక వాతావరణం మరింత ఉత్సాహంగా మారుతుందని వారు పేర్కొన్నారు. ప్రజల నుంచి కూడా ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ఔత్సాహిక గాయనీ గాయకులు హాజరై తమ మధురమైన గాత్రంతో శ్రోతలను మైమరిపించి ఉర్రూతలూగించారు. వివిధ రకాల పాటలతో కార్యక్రమం నిర్వహించడంతో మణుగూరు కళకళలాడింది.

## శ్రద్ధాంజలి ఘటించిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



**కరకగూడెం, విశాలభారతి:** మండలం, రఘునాధపాలెం గ్రామ పంచాయతీ, వెంకట్రాంపురం గ్రామానికి చెందిన సాదు శ్రీను రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి పార్థివ దేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. ఈ కార్యక్రమంలో* అనంతారం ఉప సర్పంచ్ పూజారి వెంకన్న ,మండల నాయకులు సోలం రామకృష్ణ,షేక్ రఫీ,అత్తే సారయ్య , జాడి శ్రీను ,కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన శీలం తిరుపతి రెడ్డి



**రాజేంద్రనగర్, విశాలభారతి :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. బీజేపీ సీనియర్ నాయకులు శీలం తిరుపతి రెడ్డి బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి శ్రీ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి సమక్షంలో ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.బీఆర్ఎస్ పార్టీలో చేరిన శీలం తిరుపతి రెడ్డికి, ఆయన అనుచరులకు సబితా ఇంద్రారెడ్డి, పట్లోళ్ల కార్తిక్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి పట్టం కట్టండి

- బత్తుల వాణి విప్లవ్ గౌడ్ 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి



**చౌటుప్పల్ విశాలభారతి:** అభివృద్ధికి పట్టం కట్టిన రేవంత్ ప్రభుత్వం చేస్తున్న కృషిని దృష్టిలో పెట్టుకొని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారాలతో 13వ వార్డ్ అభివృద్ధి చేస్తానని బత్తుల వాణి విప్లవ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు పథకం, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, రైతుబంధు పథకం, రేషన్ కార్డుల పంపిణీ లాంటి కార్యక్రమాలు తెలంగాణ ప్రజలు అందరికీ రాజకీయాలకతీతంగా, వర్గాలకతీతంగా ప్రతి వ్యక్తికి చేరేటట్లుగా ప్రభుత్వం పని చేస్తున్నదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం తమ పార్టీ వారికే పని చేసిందని, దాదాపు పది సంవత్సరాలపాటు అరాచక అవినీతి, దోపిడీకి తెలంగాణ గురైందని, మళ్లీ అలాంటి పొరపాట్లు చేయకుండా విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. 13వ వార్డులో ప్రధాన సమస్యలన్నీ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారాలతో వార్డు సమస్యలన్నీ పరిష్కరిస్తానని అన్నారు.

## నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**కురవి విశాలభారతి:** కురవి మండలంలోని తట్టిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకుల కుటుంబాల్లో నిర్వహించిన నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మట్టి చిన్న సైదులు మనుమరాలి నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అలాగే బిఆర్ఎస్ యూత్ నాయకుడు గాలి సైదులు కుమార్తె నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారికి పెద్దలు ఆశీర్వచనాలు అందించారు. ఇదే విధంగా గుండ్రాతి మడుగు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు శావ వెంకటేష్-దివ్య దంపతుల కుమార్తె నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో కూడా పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలు కుటుంబీయ వాతావరణంలో ఆనందోత్సాహాలతో సాగగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## అమూల్యమైన ఓటును దుర్వినియోగం చేసుకోవద్దు



**నిజామాబాద్, విశాలభారతి:** నిజామాబాద్ జిల్లా మాణిక్ బండర్ రెండో డివిజన్ పరిధిలోని మన కాంగ్రెస్ అభ్యర్థి గుండు అరుణకి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో తెలియజేశారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ఎన్నో ఉన్నాయని ఈ కార్యక్రమంలో ఆయన సభ ముఖంగా తెలియజేశారు అలాగే మాజీ ఎమ్మెల్సీ మాణిక్ బండారు ఆడబిడ్డ ఆకుల లలిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి నిలుచున్న అభ్యర్థిని మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించుకోవాలని మీ ఓటు వృథా చేసుకోకండి అని ఈ కార్యక్రమంలో వారు తెలియజేశారు.

## హీమోఫిలియా బాధితుల ప్రాణాలను కాపాడాలి

- **హీమోఫిలియా సోసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు**



**ముషీరాబాద్, విశాలభారతి:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఫ్యాక్టర్ 8,9 ఇంజిక్షన్ లను అందుబాటులో ఉంచి హీమోఫిలియా బాధితుల ప్రాణాలను కాపాడాలని హీమోఫిలియా సోసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు..బాధిత రోగులకు సరైన మందులు అందుబాటులో లేక పోవడంతో ప్రాణాలు కోల్పోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఆదివారం బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో బాధితులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హీమోఫిలియా వ్యాధిగ్రస్తులకు శరీరంలో అంతర్గతంగా రక్తస్రావం జరిగి ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడతున్నాయన్నారు.. గత నెలరోజులలో ప్రభుత్వ అసుపత్రులలో హీమోఫిలియా ఫ్యాక్టర్ మందుల సరఫరా లేకపోవడంతో ఇద్దరు బాధితులు చనిపోయారని అవేదన వ్యక్తం చేశారు. వ్యాధిగ్రస్తులను దృష్టిలో ఉంచుకొని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఫ్యాక్టర్ మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. సొసైటీ ద్వారా దాదాపు 1200 మందికి సమస్త ద్వారా చికిత్స అందిస్తున్నామని ఇది ఎంతో ఖర్చుతో కూడుకున్నదని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ రమణ, డాక్టర్ పమేలా నారాయణ్, సొసైటీ ప్రతినిధులు వెంకట నారాయణ, అబ్దుల్ రజాక్, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హైదర్షా కోట్‌లో భక్తిశ్రద్ధలతో రామలింగేశ్వర స్వామి హర్షకోత్సవం



**రాజేంద్రనగర్, విశాలభారతి:** జీహెచ్ఎంసీ 123వ డివిజన్ పరిధిలోని హైదర్షాకోట్ వెస్ట్రన్ కాలనీలో ఈరోజు శ్రీ రామలింగేశ్వర స్వామి 12వ హర్షకోత్సవ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి గారు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, పాపి రెడ్డి హాజరయ్యారు. అలాగే వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, ఏబ్లాక్ అధ్యక్షులు దప్పు నవీన్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## గంగపుత్ర సంఘం డైరీ ఆవిష్కరణ



**సికింద్రాబాద్, విశాల భారతి:** తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం రాష్ట్ర డైరీ ని పలువురు నాయకులు ఆవిష్కరించారు. ఆదివారం మధ్యాహ్నం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, సికింద్రాబాద్ జోన్ అదనపు డిసిపి జోగుల నరసయ్య, గంగపుత్ర సంఘం నేతలు గడప శ్రీహరి, ఎర్రబోయిన మల్లేష్, పాక గాలేష్, కంది నారాయణ, సందిరి నవీన్, నగరపు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ కేవలం క్రీడ కాదు... జీవన శైలి

- **యువతకు ధైర్యం, క్రమశిక్షణకు మార్గం**
- **బాలికల ఆత్మరక్షణకు కరాటే తప్పనిసరి**
- **జక్కిడి ప్రభాకర్ రెడ్డి స్పష్టం**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** ఎల్.బి.నగర్ నియోజకవర్గం పరిధిలోని పల్లవి గార్డెన్స్‌లో డైనమిక్ టైక్వాండో క్లబ్ & గంఘన్ టైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ది వరల్డ్ ఫేమస్ మార్షల్ ఆర్ట్స్ కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రతినిధి, బ్లాక్ బెల్ట్, బాడీ బిల్డర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ నేషనల్ బాడీ బిల్డర్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మార్షల్ ఆర్ట్స్ కరాటే కేవలం ఒక క్రీడ మాత్రమే కాదు.. అది ఆత్మవిశ్వాసాన్ని పెంచే గొప్ప విద్య. ఇది శరీరాన్ని బలంగా తీర్చిదిద్దడమే కాకుండా, మనసును కూడా ధృఢంగా మార్చే శక్తివంతమైన సాధన అని కొనియాడారు.నేటి యువత మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా సమాజానికి అవసరమైన ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మనియంత్రణ అలవర్చుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా బాలికలు ఆత్మరక్షణలో ముందుండాలంటే మార్షల్ ఆర్ట్స్ కరాటే అత్యంత అవసరమని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వం తరపున ఎల్లప్పుడూ క్రీడాకారులకు పూర్తి ప్రోత్సాహం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినర్ ప్రవీణ్ కుమార్, కోచ్‌లు మణిదీప్, రజని, వెంకట్, సాయి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల కో ఆర్డినేషన్ సమావేశం

- **నేడు కీసర గుట్టలో కో ఆర్డినేషన్ మీటింగ్**



**కీసర, విశాలభారతి :** ఈ నెల 15 వ తేదీన కీసర గుట్టలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నేడు ఉదయం 11 లకు దేవేందర్ గౌడ్ కమ్యూనిటీ హాల్ లో జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఓ ప్రకటనలో ఆలయ ఈ ఓ సుధాకర్ రెడ్డి తెలిపారు.ఐదు రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాల పై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం కానుంది.కావున ఈ కో ఆర్డినేషన్ సమావేశానికి జిల్లా అధికారులు అంత రానున్నారు అలాగే ఆలయ కమిటీ సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు పలువురు అందరూ ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలి అని కోరారు.

# సీఎం రేవంత్రెడ్డి పని కేసీఆర్‌ను తిట్టడమే

- **సబితా రెడ్డి తీవ్ర విమర్శలు**




**మొయినాబాద్, విశాలభారతి:** ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తన పనిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిట్టడమే పెట్టుకున్నారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గాలి మాటలు మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమంగళారం, మొయినాబాద్, సురంగల్, అప్పోజీగూడ, చిలుకూరు, హిమాయత్నగర్ వార్డుల్లో ఆదివారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సబితా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేసీఆర్ ప్రభుత్వం గత పదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఇప్పటికీ ప్రజలకు కనిపిస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ప్రజలకు ఏమి చేసిందో సీఎం రేవంత్రెడ్డి చెప్పాలని ఆమె ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటైందని విమర్శించారు. ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పాలంటే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని సబితా రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జులు జయసింహ, అమృత్‌లాల్ చౌహాన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, కొత్త నర్సింహ్మారెడ్డి, సీనియర్ నాయకులు ఆంజనేయులు, స్వప్న, నరోత్తం రెడ్డి, మహబూబ్, జగన్మోహన్రెడ్డి, వెంకట్రెడ్డి, మాజీ సర్పంచ్ లావణ్ అంజి రెడ్, నిర్దుల మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం



- **రాజ్యసభ సభ్యుడు డా. లక్ష్మణ్**

**మొయినాబాద్, విశాలభారతి:** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ పార్టీ అభ్యర్థుల తరఫున బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొయినాబాద్ మున్సిపాలిటీని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. బీజేపీ తరఫున బలపరిచిన అభ్యర్థులందరినీ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. బీజేపీ అధికారంలోకి వస్తే మున్సిపాలిటీతో పాటు అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చేస్తామని తెలిపారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సుభిక్షంగా ముందుకు సాగుతోందని, దేశంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా బీజేపీతోనే అభివృద్ధి సాధిస్తాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతోందని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారం నియంతృత్వాన్ని తలపిస్తోందని, నిజాం పరిపాలన విధానాన్ని గుర్తుకు తెస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి భాషను మార్చుకొని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ భారీగా నిధులు కేటాయిస్తోందని తెలిపారు. ఇటీవల 15వ ఫైనాన్స్ కమిషన్ నిధుల కింద గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం ఎలా ఏ రత్నం, రాష్ట్ర కార్యవర్గ కాజర్ల ప్రకాష్, జిల్లా అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ సన్వెలి ప్రభాకర్ రెడ్డి,మండల అధ్యక్షులు చందు రెడ్డి, రవీందర్ యాదవ్,మహేందర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మరొక్కసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తాను

- **ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ మూడవ వార్డు అభ్యర్థి బర్తకి జగన్నాథం**
- **ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థులు**



**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:** మరోసారి ఆదరించి ఆశీర్వదించండి 3వ వార్డును మరింత అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బర్తకి జగన్నాథం అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 3వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బర్తకి జగన్నాథం ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు తిరిగి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. 3వ వార్డును ఇప్పటికే అభివృద్ధి చేశానని మళ్లీ ఆదరించి కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలను కోరారు. గతంలో మూడో వార్డు నుంచి గెలుపొందిన అనుభవంతో వార్డుపై పూర్తి అవగాహన ఉందని, 3వ వార్డును ఇప్పటికే కోట్ల రూపాయలతో అన్ని రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. 10 సంవత్సరాలుగా పేదలకు రేషన్ కార్డులు రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడం జరిగిందిని, ప్రతి రేషన్ కార్డు పై సన్నబియ్యం ఇస్తున్నామని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా నేను ఎన్నికైన తర్వాత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, వార్డులో మౌళిక సదుపాయాలు, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, త్రాగునీరు మొదలైన సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. అలాగే పెన్షన్ రాని వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ ఇప్పిస్తామని పేర్కొన్నారు. కాబట్టి ఈ నెల 11వ తేదీన జరిగే ఎన్నికలలో మీ గుండెలపై చేయి వేసి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై సమరభేరి



- **ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం**
- **కార్మికుల హక్కుల కోసం పోరాటానికి సిద్ధం**
- **అబ్దుల్లాపూర్ మెట్టులో సిపిఐ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ**

**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 2026 ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ, ఏఐటీయూసీ, బి.ఓ.సి నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ-2లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో వాల్ పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించారు.పెద్ద అంబర్ పేట్ -52 డివిజన్ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ.. కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ సమ్మె అనివార్యమైందన్నారు. కార్మిక చట్టాల సవరణలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం వంటి సమస్యలపై ప్రజలంతా ఏకమై పోరాడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ.. కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న పాలకుల విధానాలకు గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, సిపిఐ పార్టీ అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి అజ్మేరా హరి సింగ్ నాయక్, బి.ఓ.సి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్ మాట్లాడుతూ సమ్మె లక్ష్యాలను వివరించారు. అలాగే వేషాల నరసింహ, పొన్నాల యాదగిరి, ఏఐటీయూసీ నాయకులు, బి.ఓ.సి నాయకులు డావుల రాములు, మంగళపల్లి రవి, సాయిలు, జట్టి కాశి, కురుమయ్య, కాసిం, బాలస్వామి, ఈశ్వరయ్య, నన్నేసాఫ్, శేఖర్, ఆవుల యాదగిరి, వెంకట్, శ్రీనివాస్, అశోక్, శోభన్, వెంకట్ రాములు, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కవితను కలసిన నేతలు



**సికింద్రాబాద్, విశాలభారతి:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను ఆదివారం ఆమె నివాసంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కవిత తెలంగాణాలో స్థాపించే కొత్త రాజకీయ పార్టీ కోసం నియమించిన 50 కమిటీల నివేదిక సమర్పణ లో భాగంగా విద్యాశాఖ కమిటీలో కీలక బాధ్యతలు నిర్వహించిన కొంగరి ధరణి రాణి సమగ్ర నివేదికను కవితకు సమర్పించడం జరిగింది. తనకు అప్పగించిన భాద్యతను సమర్ధవంతంగా విద్యా శాఖ పై అధ్యయం చేసి పూర్తి నివేదికను కవిత కు అందజేశారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**బోడుప్పల్, విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా కొల్తూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలనే లక్ష్యంతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజల కోసం పనిచేసే నాయకులకే ఓటు వేయండి

- **బోడుప్పల్లో 364వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు జ్ఞానమాల**
- **ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి**



**బోడుప్పల్, విశాలభారతి:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యుడు రాపోలు శ్రీరాములు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 364వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం రాపోలు శ్రీరాములు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో, రేపు 11 తారీఖు నాడు జరిగే ఎన్నికలలో పోటీ చేసిన దళిత, బహుజనులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజలు కూడా ప్రజల సమస్యలపై పోరాడుతూ ప్రజల కోసం పనిచేసే నిజమైన నాయకులకు మాత్రమే ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య, బెక్కం శివ, చిల్ల అంజయ్య, సగ్గు నరసింహ, జై భీమ్ అజయ్,కంచి సతీష్, సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.

## యాదవ యువత విద్య, ఉపాధిలో ముందు ఉండాలి

- **ఎంపీడీవో ముత్యాలరావు**



**అశ్వాపురం, విశాలభారతి:** యాదవ యువత విద్యా ఉపాధి రంగాలలో మరింత ముందుకు వెళ్లాలని ఎంపీడీవో ముత్యాలరావు అన్నారు. ఆదివారం మల్లెలమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన యాదవ యువత క్యాలెండర్ ఆవిష్కరణలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతు వేదిక ప్రాంగణం లో వెలమ రాజేందర్ అధ్యక్షతన జరిగిన మల్లెలమడుగు, మొండికుంట, రామచంద్రపురం గ్రామాలలోల సమావేశం నిర్వహించారు. తొలుత యాదవ యువత క్యాలెండర్ ఆవిష్కరించారు. క్యాలెండర్ అన్ని వర్గాల వారికి అనుకూలంగా సమగ్ర వివరాలతో ఉందని అన్నారు. విశిష్ట అతిథులుగా హాజరైన సారపాక సీనియర్ ఉపాధ్యాయులు మల్లెల సత్యనారాయణ, కమలాపురం ప్రధానోపాధ్యాయులు బొల్లం ఐలయ్య, భద్రాచలం రిటైర్డ్ ఏ టి డబ్ల్యూ ఓ తుప్పతూరి వీరసోములు,సర్గం బాలనర్సయ్య, తూము పెద్ద రాఘవులు లు ఉపన్యాసిస్తూ సమాజం లో బాగా వెనుక పడ్డ యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా విద్య పై ద్రుష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా ఉద్యోగ ఉపాధి రంగాలలో స్థిరపడి ఆర్థిక వనరులను సమీకరించుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ సమావేశంలో యాదవులు, దేవరపు శ్రీనివాస్, తూము చిన్న వీర రాఘవులు, కోడి పెద్ద వెంకన్న, బద్ది సందీప్, వేల్పుల నారాయణ, పసుల వినయ్, చిట్యాల సత్యం, బద్ది సాయిలు, బాతుక ఐలయ్య, తూము వెంకన్న,దారపు శ్రేనివాస్, మంగి విజయ్ తదితర యాదవులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుని అరెస్ట్



**అశ్వాపురం, విశాలభారతి :** యువకుడ్ని హత్య చేసిన కేసులో నిందితున్ని ఆదివారం అశ్వాపురం సిఐ జి. అశోక్ రెడ్డి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని చవిటిగూడెం గ్రామంలో ఈనెల 6వ తేదీన భాతిక విజయ్ అనే వ్యక్తి అతిగా మద్యం సేవించి ఇంటి వద్ద తల్లి సత్యవతిని విపరీతంగా కొడుతున్నాడు. ఈ క్రమంలో ఆమె పెద్ద కుమారుడు అరుణ్ కి విజయ్ కి మధ్య తీవ్ర వివాదం చోటుచేసుకుంది. దీంతో కోపోద్రిక్తుడైన అరుణ్ పక్కనే ఉన్న మంచం కర్రతో కొట్టాడు. ఈ ఘటనలో అతనికి గాయాలవడంతో తొలుత అశ్వాపురం ఆసుపత్రికి అక్కడనుండి మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మృతి చెందాడని తెలిపారు. మృతుడి సోదరులపై అత్యా నేరం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు.



# పూజా హెగ్డేకే సవాల్ విసిరిన బుడతడు..

సోషల్ మీడియాలో ఎప్పుడు ఏ వీడియో వైరల్ అవుతుందో చెప్పలేని. అయితే తాజాగా బుట్టబొమ్మ పూజా హెగ్డే నటించిన 'మౌనికా' (కూలీ సినిమాలోని పాట) సాంగ్‌కు ఒక చిన్నారి వేసిన స్టెప్పులు ఇప్పుడు నెట్టింట హల్చల్ చేస్తున్నాయి. రీసెంట్‌గా తమిళనాడులో జరిగిన ఒక ఈవెంట్‌కి పూజా హెగ్డే ముఖ్య అతిథిగా రాగా.. ఈ వేడుకలో వేదికపై వచ్చి పూజా హెగ్దేను మౌనిక డ్యాన్స్ చేయమని అభిమానులు కోరతారు. అయితే పూజా మౌనికా పాటకు డ్యాన్స్ చేస్తుండగా.. అదే వేదికపై ఒక బుడతడు పూజాకి షాక్ ఇస్తూ.. సూపర్ స్టెప్పులతో అదరగొట్టాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Madarapu Ashok. RNI No APTEL/2010/32877.